RNI TELTEL/2024/89620

నేటి శుభోదయము

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 71, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 13 - జూన్ - 2026 , వెల రూ.5/-

ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు
ప్రభుత్వం కృషి చేస్తోంది
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

★ సీతమ్మసాగర్ బ్యారేజీ, సీతారామ ఎత్తిపోతల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించింది

★సీతమ్మసాగర్ న్యాయవివాదాల తొలగింపుపై చర్యలు

★"ఖమ్మం జిల్లాలోని గిరిజన నియోజకవర్గాల సమగ్రాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది

హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని... సీతమ్మసాగర్ బ్యారేజీ, సీతారామ ఎత్తిపోతల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో మిగతా 2 లో

మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య

పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు మిగతా 2 లో

భారతీయ సిబ్బంది నౌకపై దాడి..
అమెరికాకు భారత్ మరోసారి గట్టి నిరసన

48 గంటల్లో రెండోసారి అమెరికా దౌత్యాధికారిని పిలిపించిన భారత్



ఒమన్ తీరంలో భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై దాడి

గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికుల మృతి

చర్చలు, దౌత్య పరిష్కారాల ద్వారానే ఉద్రిక్తతలు తగ్గాలని స్పష్టం

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--2 విస్తరణకు సహకారం అందించాలి

★నీతి ఆయోగ్ ముందు ప్రతిపాదించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

★ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవానికి సహకరించాలని వినతులు

★విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తులుగా నిలుస్తున్న ఆరు మెట్రో నగరాల సమగ్ర అభివృద్ధికి ఎం--6 టాస్క్‌ఫోర్స్ పేరుతో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ నగరాలను ప్రపంచ ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు ఒక్కో మెట్రో నగరానికి రూ. లక్ష కోట్ల చొప్పున మొత్తం మిగతా 2 లో

సముద్రాల్లో దాడులు.. భారత నావికుల రక్షణపై
కేంద్రం కీలక ప్రకటన

భారత నావికుల భద్రత, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ప్రకటన

ఒమన్ సమీపంలో 24 మంది భారతీయులతో ఉన్న నౌకపై క్షిపణి దాడి

విదేశాంగ శాఖ, నౌకాదళంతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని వెల్లడి

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం
కూటమి ఏర్పడింది

●ప్రజల తీర్పే చరిత్రను మార్చింది..

ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది: పవన్ కల్యాణ్

●ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

అమరావతి: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని మిగతా 2 లో

జగన్ పేరులో 'జీ' అంటే 'జెన్ జీ' కాదు..
గొడ్డలి.. విధ్వంసమే ఆయన ఎజెండా: మంత్రి లోకేశ్

- రూ. లక్ష కోట్లతో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును ప్రారంభిస్తామన్న మంత్రి
- జగన్‌కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉందంటూ సెటైర్లు
- చిన్నప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ డీఎస్సీపై పగబట్టారని ఎద్దేవా
- ప్రజాప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో దాడులు, కబ్జాలు, హత్యలు లేవన్న లోకేశ్

ఖమ్మం బాలికకు హరీశ్ రావు పరామర్శ..
కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్

- ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి, భవనంపై నుంచి తోసివేత ఘటన
- తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు
- నిందితుడు గౌస్‌ను

పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా మస్క్..
ఆయన సంపద భారత జీడీపీలో నాలుగో వంతు!



1.1 ట్రిలియన్ డాలర్లకు చేరిన సంపద

స్పేస్‌ఎక్స్ ఐపీఓతో సంపదలో భారీ పెరుగుదల

తైవాన్ జీడీపీ కంటే ఎక్కువ ఆస్తులు

స్పేస్‌ఎక్స్ వాటా విలువే 866 బిలియన్ డాలర్లు

ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానం

అమెరికా క్షిపణి దాడిలో మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి...

- చంద్రబాబు తీవ్ర విచారం
- ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- దాడిలో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ సురేష్ మృతి
- మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు ప్రకటన

అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది: సీఎం చంద్రబాబు

★హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నాం

★దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం

★సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి..

★ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని

★చారిత్రక విజయానికి కారణమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు: డిప్యూటీ సీఎం పవన్

తిరుపతి: స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. మిగతా 2 లో

'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు?
ఆ పార్టీలు విలీనం కానున్నాయా?

కాంగ్రెస్‌లోకి తిరిగి చేరే అంశంపై టీఎంసీ, ఎన్సీపీ-ఎస్పీ చుట్టూ చర్చ

మమతా, శరద్ పవార్ విలీనానికి సిద్ధమంటూ నానా పటోలే వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతిపక్ష ఐక్యతకు కాంగ్రెస్ నేతల పిలుపు

సోనియా, రాహుల్‌తో మమతా-అభిషేక్ భేటీల తర్వాత ఊహాగానాలు

విలీన ప్రతిపాదన వస్తే టీఎంసీ నుంచే రావాలని కాంగ్రెస్ స్పష్టీకరణ



ఢిల్లీ: దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి వేదిక సిద్ధమవుతోందా? ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రాంతీయ పార్టీలను స్థాపించిన నేతలు మళ్లీ అదే గూటికి చేరబోతున్నారా? ఈ ప్రశ్నలే ప్రస్తుతం మిగతా 2 లో

భారతీయ సిబ్బంది నౌకపై దాడి.. అమెరికాకు భారత్ మరోసారి గట్టి నిరసన

అమరావతి: ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు కొనసాగుతుండటంతో అమెరికా తీరు పట్ల భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత 48 గంటల్లో రెండోసారి ఢిల్లీలోని అమెరికా సీనియర్ దౌత్యాధికారిని విదేశాంగ శాఖ పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. నిన్న జరిగిన ఘటనలో 20 మంది భారతీయ సిబ్బంది ఉన్న ఓ వాణిజ్య నౌక దాడికి గురికావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా అధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి భారత విదేశాంగ శాఖ తమ ఆందోళనలను నేరుగా తెలియజేసింది. గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందడంతో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒమన్ తీర ప్రాంతంలో నాలుగు రోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న మూడు వాణిజ్య నౌకలను అమెరికా నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని భారత ప్రభుత్వం వెల్లడించింది. భారత నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. సెట్టెబెల్లో నౌకపై దాడి జరిగిన వెంటనే అమెరికా అధికారులకు గట్టి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆగాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే చర్చలు, దౌత్య మార్గాలే సరైనవని భారత్ స్పష్టం చేసిందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్ముజ్ జలసంధిలో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నౌకాయానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని భారత్ కోరింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు అన్ని పక్షాలు సంభాషణల బాట పట్టాలని ఢిల్లీ పిలుపునిచ్చింది.

సముద్రాల్లో దాడులు.. భారత నావికుల రక్షణపై

కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ: సముద్ర వాణిజ్య మార్గాల్లో ఇటీవలి కాలంలో పెరుగుతున్న దాడుల నేపథ్యంలో భారతీయ నావికుల భద్రత, సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నావికుడికి అండగా ఉంటామని స్పష్టం చేసింది. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణించే నావికులకు, నౌకా కంపెనీలకు కీలక సూచనలు జారీ చేసింది. ఇటీవల ఒమన్‌లోని సోహార్‌కు ఈశాన్యంగా 20 నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణిస్తున్న 'ఎంటీ సెట్టెబెల్లో' అనే నౌకపై క్షిపణి దాడి జరిగినట్లు వార్తలు వచ్చాయి. పలావు జెండాతో ఉన్న ఈ ట్యాంకర్‌లో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా, వారిలో 24 మంది భారతీయులే ఉన్నారు. ఈ ఘటనతో వాణిజ్య నౌకలకు పొంచి ఉన్న ప్రమాదాలు మరోసారి స్పష్టమయ్యాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కీలక ప్రకటన చేశారు. ప్రతి భారతీయ నావికుడి భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. నావికుల భద్రత కోసం విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత నౌకాదళం, విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, మిత్రదేశాల సముద్రయాన యంత్రాంగాలు, షిప్పింగ్ కంపెనీలతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని ఆయన వివరించారు. బాధిత నావికులకు, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆధ్వర్యంలోని సీఫేరర్స్ వెల్ఫేర్ ఫండ్ సొసైటీ (ఎస్‌దబ్ల్యూఎఫ్ఎస్) సిద్ధంగా ఉందని ప్రభుత్వం తెలిపింది. ప్రోటోకాల్ ప్రకారం, ఇలాంటి సంఘటనల్లో మరణించిన నావికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎస్‌దబ్ల్యూఎఫ్ఎస్ అందిస్తుంది. అంతేగాక డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ద్వారా నావికులకు పలు సూచనలు జారీ చేసింది. ప్రమాదకర జలాల్లో ప్రయాణించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నావికులను హెచ్చరించింది. నౌకల నిర్వాహకులు, షిప్పింగ్ కంపెనీలు సముద్ర భద్రతా ప్రోటోకాల్స్‌ను కచ్చితంగా పాటించాలని, ప్రభుత్వ సలహాలను ఎప్పటికప్పుడు గమనించాలని ఆదేశించింది. భారత నావికులకు సంబంధించి ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే తమకు నివేదించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని సంబంధిత ఏజెన్సీలు హై అలర్ట్‌లో ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా మస్క్.. ఆయన సంపద భారత జీడీపీలో నాలుగో వంతు!

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరో అరుదైన రికార్డు సృష్టించారు. 1 ట్రిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపద కలిగిన తొలి వ్యక్తిగా నిలిచారు. స్పేస్‌ఎక్స్ ఐపీఓ విజయవంతం కావడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ 1.1 ట్రిలియన్ డాలర్లను (రూ.94.6 లక్షల కోట్లు) దాటనున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి రావడంతో మస్క్ సంపదలో ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదైంది. ఐపీఓకు ముందు ఆయన సంపద సుమారు 780 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఇప్పుడు స్పేస్‌ఎక్స్‌లోని వాటా విలువ ఒక్కటే 866 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలుస్తోంది. టెస్లా, ఇతర కంపెనీల్లోని వాటాలను కలుపుకొంటే మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటుతోంది. ఈ స్థాయిలో సంపద కలిగిన వ్యక్తి ఇప్పటివరకు లేరు. స్పేస్‌ఎక్స్ ఐపీఓకు ముందు కూడా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద దాదాపు 971 బిలియన్ డాలర్లుగా ఉండేది. రెండో స్థానంలో ఉన్న గూగుల్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ సంపద సుమారు 304 బిలియన్ డాలర్లు మాత్రమే మస్క్ సంపద ఇప్పుడు కొన్ని దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థలనే దాటిపోవడం విశేషం. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం తైవాన్ జీడీపీ విలువ 976.7 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 4.15 ట్రిలియన్ డాలర్లని (రూ.356.9 లక్షల కోట్లు) అంచనా. అంటే మన దేశ ఆర్థిక వ్యవస్థలో దాదాపు నాలుగో వంతుకు సమానమైన సంపద ఒక్క మస్క్ వద్దే ఉంది. 1971లో దక్షిణాఫ్రికాలో జన్మించిన ఎలాన్ మస్క్ గత మూడు దశాబ్దాల్లో ప్రపంచ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేసిన వ్యక్తిగా ఎదిగారు. టెస్లా ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త దిశ చూపించారు. స్పేస్‌ఎక్స్‌తో అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. న్యూరాలింక్, బోరింగ్ కంపెనీ వంటి సంస్థలను కూడా స్థాపించారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి దానికి 'ఎక్స్'గా పేరు మార్చిన సంగతి తెలిసిందే. మస్క్ కంపెనీలకు పెట్టుబడిదారులు ఇస్తున్న ప్రత్యేక విలువను మార్కెట్ విశ్లేషకులు 'ఎలాన్ ప్రీమియం'గా అభివర్ణిస్తున్నారు. ఆయన ఆలోచనలు, వ్యాపార దూకుడు, భవిష్యత్‌పై పెట్టే భారీ పందేలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని చెబుతున్నారు. అందుకే సంప్రదాయ విలువల లెక్కలకు మించి ఆయన కంపెనీలకు మార్కెట్‌లో భారీ విలువ లభిస్తోందని విశ్లేషిస్తున్నారు.

మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై

సిట్ విచారణ జరిపించండి

ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు

అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీస, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. " నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారు.

చారిత్రక విజయానికి కారణమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు: డిప్యూటీ సీఎం పవన్

ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, దిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లింది" అని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--2 విస్తరణకు సహకారం అందించాలి

మొదటి పేజీ తరువాయి

రూ. 6 లక్షల కోట్లు కేటాయించాలని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రతిపాదించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ. లక్ష కోట్లివ్వాలని కోరింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రతిపాదనలు చేశారు. దేశ జనాభాలో దాదాపు 10 శాతం మంది హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు నగరాల్లో నివసిస్తుండగా దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో సుమారు పావు వంతు (25 శాతం) వాటాను ఇవే సమకూరుస్తున్నాయని.. అందువల్ల ఈ నగరాల అభివృద్ధిని సాధారణ వ్యయంగా కాకుండా, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి అవసరమైన వ్యూహాత్మక పెట్టుబడిగా చూడాలని రేవంత్‌రెడ్డి సూచించారు. అదే సమయంలో రాష్ట్రంలోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఆర్థిక, పరిపాలనా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్--2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎస్‌జీడీపీ సాధించే రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం'అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం పట్టణ, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టామని.. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా ప్రీ--ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే క్యాంపస్‌లో విద్య, భోజనం, రవాణా, డిజిటల్ లెర్నింగ్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. 105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం సుమా రు రూ. 24,000 కోట్ల వ్యయంతో ప్రణాళిక



రూపొందించామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామ ని వివరించారు. 65 ఐటీఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తూ రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి కోర్సులు అందిస్తున్నామన్నారు. 26 వేలకుపైగా విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అందించామని.. ఉపాధ్యాయుల కొరత తీ ర్చేందుకు 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినట్లు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి లేదా అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చూడాలనుకుంటే సంతోషంగా చూపిస్తామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టులో టాటా రూ. 2,100 కోట్ల పెట్టుబడి పెడుతోందన్నారు.

నీతి ఆయోగ్‌కు సీఎం చేసిన వినతులు ఇవీ..

తెలంగాణ విద్యార్థుల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఐఐఎంను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ విస్తరణకు వెన్నెముకగా భావిస్తున్న రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు వేగవంతానికి సహకరించాలి. భారత్ ఫ్యూచర్ సిటీని ఏపీలోని మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించే 12 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు అందించాలి. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--2 విస్తరణకు సహకారం అందించాలి. హైదరాబాద్ చారిత్రక జీవనాడి అయిన మూసీ నదిని ప్రపంచస్థాయి రివర్‌ఫ్రంట్‌గా అభివృద్ధి చేసేందుకు నిధులివ్వాలి. 30 వేల ఎకరాల్లో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్, నెట్ జీరో 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి ప్రత్యేక గుర్తింపు, ఆర్థిక మద్దతు ఇవ్వాలి. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు, పీఎంకేఎస్‌వై సాయం మంజూరు చేయాలి. ఫీ సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణకు ప్రాధాన్యమిచ్చి ఎలక్ట్రానిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏపీఎంపీ, ఓసాట్ క్లస్టర్లు, మైక్రో ఎల్ఈడీ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు ఏర్పాటు చేయాలి.

జగన్ పేరులో 'జీ' అంటే 'జెన్ జీ' కాదు.. గొడ్డలి..

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

జగన్‌కు సీసీడీ జబ్బుంది.. జీ అంటే గొడ్డలి

ప్రతిపక్ష నేత జగన్‌కు 'సీసీడీ' (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటిని తానే తెచ్చానని ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. "ఇంకొంత కాలం సమయం ఇస్తే, ఆగస్టు 15న ప్రెస్‌మీట్ పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మా తాతేనని ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ తెచ్చిన కంపెనీలు కేవలం ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ వంటి మద్యం బ్రాండ్లు మాత్రమేనని ఆరోపించారు. "జగన్ పేరులో ఉన్న 'జీ' అంటే జెన్-జీ అనుకుంటున్నారు. కానీ, ఆ జీకి అసలు అర్థం 'గొడ్డలి'. విధ్వంసమే ఆయన ఎజెండా" అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు.

రెండేళ్ల పాలనలో ప్రశాంతత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో

ప్రశాంత వాతావరణం నెలకొందని లోకేశ్ అన్నారు. గతంలో మాదిరిగా దాడులు, జేసీబీలతో కూల్చివేతలు, కబ్జాలు, హత్యలు, బెదిరింపులు లేవని చెప్పారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చంద్రగిరి గడ్డపై చెప్పాను. వెంకన్నతో పెట్టుకోవద్దు, మాడి మసైపోతావని జగన్‌ను హెచ్చరించాను. ఆయన వినకుండా స్వామితోనే పెట్టుకున్నారు, ఫలితం 2024లో చూశారు" అని గుర్తుచేశారు. వై నాట్ 175 అన్నవారికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, సిద్ధం అన్నవారికి ప్రజలు యుద్ధం ప్రకటించారని అన్నారు.

డీఎస్సీపై జగన్ విమర్శలు.. రాజ్యాంగంపై దాడి

చిన్నప్పుడు పదో తరగతి పేపర్ లీక్ కేసులో దొరికినప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ ఉపాధ్యాయులపై కక్షగట్టారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన చరిత్ర జగన్‌దని విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 226 కేసులు వేశారని, అయినా 150 రోజుల్లో 16,347 పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఇప్పుడు డీఎస్సీపై జగన్ చేస్తున్న ఆరోపణలు తనపైనో, ప్రభుత్వంపైనో కాదని, నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ప్రశ్నించడమేనని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2000 నుంచి ఒకేసారి రూ.4000కు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6,000 కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం-2' కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' అని అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు, ఫైటర్ జెట్ ప్రాజెక్టు వంటివి సాకారమయ్యాయని తెలిపారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అహంకారానికి పోకుండా, ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని, ప్రజలకు చేసిన మంచి పనులను వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ఏర్పడింది

ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చారిత్రక విజయానికి కారణమైన ప్రజలకు, కూటమి శ్రేణులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. "రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారాన్ని ఇవ్వలేదు.. ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితం. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం కూటమి ఏర్పడింది. అధికారాన్ని పంచుకోవడం కోసం కాదు.. బాధ్యతను పంచుకోవడం కోసం ఈ కూటమి ముందుకొచ్చింది" అని పవన్ అన్నారు. జనసేన కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయం సాధించడం తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఎన్‌డీయే ప్రభుత్వ సమష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఇటీవల జరిగిన విశాఖ స్ట

“ఎబోలా అలర్ట్ భయం వద్దు, జాగ్రత్తలు ముద్దు

-- స్వీయ నియంత్రణనే రక్ష

విశాఖపట్నం, నేటి శుభోదయ ::: కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో వణికిస్తున్న ఎబోలా ప్రపంచవ్యాప్తంగా కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చినా స్వీయ నియంత్రణలోకి వెళ్లాలని సూచించింది. భారత్ లో ఇప్పటివరకు ఎబోలో కేసులు ఏవీ నిర్ధారణ కానప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. మనకు రాదులే అనే నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు తీసుకోవటం కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే పుకార్లు నమ్మకుండా.. ప్రభుత్వ సూచనలు పాటించడం అవసరమని చెబుతున్నారు. భయాన్ని వీడి, జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎబోలా ముప్పు నుంచి తప్పించుకోవచ్చని భరోసా ఇస్తున్నారు. అనుమానం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్ళటం మంచిదని సూచిస్తున్నారు. ఇటీవల సుడాన్ నుండి హైదరాబాద్ కు వచ్చిన ఇద్దరికి లక్షణాలు కనిపించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎబోలా పట్ల అలర్ట్ అయ్యారు. ఎబోలా లక్షణాలు పసిగట్టడం, దాదాపు 21 రోజులు స్వీయ నియంత్రణలోకి వెళ్ళటం మంచిదని చెబుతున్నారు. కల్లోలం సృష్టించిన కరోనా వైరస్ ను ఎదుర్కోవడం ద్వారా ఎన్నో అనుభవాలను, సంసిద్ధతను మన దేశం తెలుసుకుంది. ఎబోలా పట్ల భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం. పరిశుభ్రత చర్యలు పాటించడం, రోజుకి నాలుగు సార్లు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. మాంసాహారులు బాగా ఉడికించి తినడం శ్రేయస్కరం. ఈ నేపథ్యంలో ఎబోలా పట్ల అవగాహనకు, లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ఎబోలా “బుండిబుగ్యో” వైరస్ కోసం వైద్య సేవలు అందించేందుకు అవసరమైతే ప్రతి జిల్లాలో ఎబోలా అత్యవసర వార్డును కూడా ఏర్పాటు చేస్తే మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భయం వద్దు, జాగ్రత్తలే ముద్దు అనే భావనతో ముందుకు సాగాలి.

ఎబోలా ను ఎదుర్కోవడం ఎలా

ఎబోలా వ్యాధి అనేది మానవులలో వచ్చే ఒక తీవ్రమైన, ప్రాణాంతకమైన అనారోగ్యం.మూడు వేర్వేరు వైరస్‌లు పెద్ద ఎత్తున ఎబోలా వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇవి ఎబోలా వైరస్, సుడాన్ వైరస్, బుండిబుగ్యో వైరస్.

ఎబోలా వ్యాధిలో సగటు మరణాల రేటు సుమారు 50శాతంగా ఉంది. గత వ్యాప్తిలలో మరణాల రేట్లు 25--90శాతం మధ్య మారుతూ వచ్చాయి.ఆమోదించబడిన టీకాలు, చికిత్సలు కేవలం ఒక వైరస్ (ఎబోలా వైరస్)కు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన బుండిబుగ్యో వైరస్ తదితర వాటికి మందులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

- వ్యాప్తి నియంత్రణ ఎలా

వ్యాప్తి నియంత్రణ అనేది రోగులకు అందించే సహాయక సంరక్షణ, సంక్రమణ నివారణ, నియంత్రణ, వ్యాధి పట్ల నిఘా, కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయోగశాల సేవలు, సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు, అవసరమైతే టీకాలు వేయడం, వంటి అనేక చర్యలపై ఆధారపడి ఉంటుంది.ఎబోలా వ్యాధి అనేది ఫిలోవిరిడే కుటుంబంలోని ఆర్థోఎబోలావైరస్ జాతికి చెందిన వైరస్‌ల వల్ల వస్తుంది. ఇప్పటివరకు ఆరు రకాల ఆర్థోఎబోలావైరస్‌ను గుర్తించారు. వీటిలో మూడు పెద్ద వ్యాప్తికి కారణమవుతాయని తెలిసింది.ఎబోలా వైరస్ వ్యాధి (ఈవిడి)కి కారణమయ్యే ఎబోలా వైరస్ (ఈ బిఓవి),సుడాన్ వైరస్ వ్యాధి (ఎస్ వి డి)కి కారణమయ్యే సుడాన్ వైరస్ (ఎస్ యుడి వి),బుండిబుగ్యో వైరస్ (బీడీబీవీ) కారణమవుతుంది బుండి బుగ్యో వైరస్ వ్యాధి (బీవీడీ)కి. ఎబోలా వ్యాధి మొదటిసారిగా 1976లో రెండు ఏకకాల వ్యాప్తిలలో సంభవించింది. ప్రస్తుత దక్షిణ సూడాన్‌లోని నజారాలో సూడాన్ వైరస్ వ్యాధి కాగా, రెండవ వ్యాప్తి ప్రస్తుత డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని యంబుకులో బుండిబుగ్యో వైరస్ జరిగింది. ఈ రెండవ వ్యాప్తి ఎబోలా నదికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో సంభవించింది, ఆ నది పేరు మీదుగానే ఈ వ్యాధికి ఆ పేరు వచ్చింది. ఎబోలా కొన్ని వైరస్ లకు టీకాలు, చికిత్సలు ఉన్నప్పటికీ, ఎస్ వి డి లేదా బీవీడీ నేటి బుండిబుగ్యో వైరస్ వంటి ఎబోలా వ్యాధులకు ఆమోదించబడిన టీకా లేదా చికిత్స ఏదీ లేదు. ప్రతిపాదిత మందుల ఉత్పత్తులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

- ఒకరి నుండి ఒకరికి వ్యాధి ప్రబలడం

టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు ఆర్థోఎబోలావైరస్‌కు సహజ ఆతిథేయ జీవులని భావిస్తున్నారు . అనారోగ్యంతో లేదా చనిపోయి ఉన్న లేదా వర్షారణ్యాలలో కనిపించే పండ్ల గబ్బిలాలు, చింపాంజీలు, గొరిల్లాలు, కోతులు, అడవి జింకలు లేదా ముళ్ళపందులు వంటి సోకిన జంతువుల రక్తం, స్రావాలు, అవయవాలు లేదా ఇతర శరీర ద్రవాలతో ప్రజలు దగ్గర గా ఉన్నప్పుడు ఈ వైరస్ మానవ జనాభాలోకి ప్రవేశించగలదు. అడవిలో ఉండే పెద్ద గబ్బిలాలు ఎబోలా వైరస్ కు మూలం. అవి కొరికిన పండ్లు తిన్నా.. గబ్బిలాలను వేటాడి మాంసాహారంగా తిన్నా ఎబోలా వస్తుంది. ఆఫ్రికాలో ఇలానే మొదలైంది.గాయపడిన చర్మం లేదా శ్లేష్మ పొరల ద్వారా ప్రత్యక్ష సంపర్కం వల్ల ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి ఈ వైరస్ సోకవచ్చు అని వైద్య నిపుణులు చెపుతున్నారు. బుండిబుగ్యో వైరస్ అయితే రక్తంలో వైరస్ ఉన్నంత కాలం వారు ఇతరులకు వ్యాధిని అంటించగలరు.ఎబోలా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నప్పుడు ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది తరచుగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అంటువ్యాధి నివారణ జాగ్రత్తలను కఠినంగా పాటించనప్పుడు, రోగులతో సన్నిహితంగా ఉండటం ద్వారా ఇది సంభవిస్తుంది.బుండిబుగ్యో వైరస్ తో మరణించిన వ్యక్తి మృతదేహంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న, ఖనన కార్యక్రమాలు చేసిన కూడా ఎబోలా వ్యాధి వ్యాప్తికి దోహదం చేస్తాయి.సంక్రమణ నుండి లక్షణాలు కనిపించే వరకు ముఖ్యం గా బుండిబుగ్యో వైరస్ కాల వ్యవధి 2 రోజుల నుండి 21 రోజుల వరకు వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని బట్టి రోగం బయటపడుతుంది.

- ఎబోలా వ్యాధి లక్షణాలు

ఎబోలా వ్యాధి లక్షణాలు అకస్మాత్తుగా కనిపించవచ్చు.వాటిలో జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి ఉంటాయి. వీటి తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది ఈ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.రక్తస్రావం ఒక సాధారణ లక్షణం అనే భావన ఉన్నప్పటికీ, ఇది అంత తరచుగా జరగదు. వ్యాధి ముదిరిన దశలో సంభవించవచ్చు. కొంతమంది రోగులలో వాంతి, మలంలో రక్తం పడటం, ముక్కు, చిగుళ్ళు నుండి రక్తస్రావంతో సహా అంతర్గత, బాహ్య రక్తస్రావం జరగవచ్చు. సూదులు చర్మాన్ని గుచ్చిన ప్రదేశాలలో కూడా రక్తస్రావం జరగవచ్చు.

--రోగ నిర్ధారణ

ఎబోలా వ్యాధిని మలేరియా, టైఫాయిడ్ జ్వరం, షిగెల్లోసిస్, మెనింజైటిస్, ఇతర వైరల్ హెమరేజిక్ జ్వరాల వంటి ఇతర అంటు వ్యాధుల నుండి వైద్యపరంగా వేరు చేసి గుర్తించడం కష్టం.ఎందుకంటే వ్యాధి యొక్క ప్రారంభ దశలో లక్షణాలు ఒకేలా ఉంటాయి.

- చికిత్స

సంవత్సరాలుగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ), దాని భాగస్వాములు, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను ఎలా అందించాలి. వారు బ్రతికే అవకాశాలను ఎలా పెంచాలి అనే విషయాలను వివరించే మార్గదర్శకాలను, శిక్షణను అభివృద్ధి చేశాయి. ఇదే ఆప్టిమైజ్డ్ సపోర్టివ్ కేర్ అని పిలువబడింది. రోగిని కోలుకోవడానికి ఉత్తమ మార్గంలో ఉంచే ఇతర విధానాలను కవర్ చేస్తుంది.ప్రమాద కారకాలపై, వ్యక్తులు తీసుకోగల రక్షణ చర్యలపై అవగాహన పెంచడం మానవ వ్యాప్తిని తగ్గించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ప్రమాదాన్ని తగ్గించేందుకు వీలుగా అనేక అంశాలపై దృష్టి పెట్టాలి. ఎబోలా రోగులతో దగ్గరి శారీరక సంబంధాన్ని నివారించాలి. త్వరితగతిన సంరక్షణ అందించడానికి, ఇంట్లో వ్యాధి వ్యాప్తిని నివారించడానికి, రోగులను నిర్దేశిత చికిత్సా కేంద్రంలో వేరుగా ఉంచాలి.ప్రజలకు వ్యాధి గురించి, అలాగే దాని వ్యాప్తిని ఎలా నియంత్రించాలో అనే విషయంపై పూర్తి అవగాహన ఉండాలి. వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా మరణించిన వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు మెడికల్ టీమ్ సహాయం తో నిర్వహించడం , ఎబోలా వ్యాధి సోకిన వారితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి 21 రోజుల పాటు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా, ఆరోగ్యవంతులను రోగుల నుండి వేరు చేయడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సంరక్షణ అందించడం వంటివి ఉన్నాయి. మంచి పరిశుభ్రతను, శుభ్రమైన వాతావరణాన్ని పాటించడం కూడా చాలా ముఖ్యం.ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడంఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల వ్యాధి నిర్ధారణతో సంబంధం లేకుండా, వారికి చికిత్స అందించేటప్పుడు ఎల్లప్పుడూ ప్రామాణిక జాగ్రత్తలు తీసుకోవాలి . వీటిలో ప్రాథమిక చేతి పరిశుభ్రత, శ్వాసకోశ పరిశుభ్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల వాడకం (వ్యాధి సోకిన పదార్థాల తుంపరలు లేదా ఇతర స్పర్శను నివారించడానికి), సురక్షితమైన ఇంజెక్షన్ పద్ధతులు మరియు సురక్షితమైన, గౌరవప్రదమైన మెడికల్ బృందంచే ఖనన పద్ధతులు ఉన్నాయి.ఎబోలా వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్న లేదా నిర్ధారించబడిన రోగులకు చికిత్స అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల రక్తం, శరీర ద్రవాలతో పాటు, దుస్తులు, పరుపుల వంటి కలుషితమైన ఉపరితలాలు లేదా వస్తువులతో సంబంధాన్ని నివారించడానికి అదనపు అంటువ్యాధి నియంత్రణ చర్యలను పాటించాలి.

- ప్రాణాలతో బయటపడిన వారి సంరక్షణ

కోలుకున్న వారందరికీ, వారి భాగస్వాములకు, కుటుంబాలకు గౌరవం, మర్యాద, కరుణ చూపించాలి. ఆర్థోఎబోలావైరస్ పరీక్షలో నెగటివ్ వచ్చిన కోలుకున్న రోగులను ఐసోలేషన్‌లో ఉంచవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ (

డబ్ల్యూ హెచ్ ఓ) సిఫార్సు చేస్తోంది. కోలుకున్న వారు వైద్యపరమైన, మానసిక పరిణామాల (సీక్వెలే) రెండింటితోనూ బాధపడవచ్చు. ఈ పరిణామాలను తగ్గించడానికి సంరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం , సమాజంలో తిరిగి కలవడానికి మద్దతు ఇవ్వడం, కౌన్సెలింగ్, బయోలాజికల్ పరీక్షలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభావిత దేశాలను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారిపై నిఘా ఉండాలి, అంతర్జాతీయ విమానాశ్రయాలు ట్రాన్సిట్ హాల్టిలో వ్యాధి కి గురికావచ్చు, కాని ఎయిర్ పోర్టు లో గంటల్లో వ్యాధి లక్షణాలు కనబడకపోవచ్చు. 21 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ఆర్థిక ఇబ్బందుల రిత్యా ముందు జాగ్రత్త పేరుతో విదేశాల నుంచి వచ్చే వారిని 21 రోజులు కోరంటైన్ (ఎవరిని కలవకుండా) పెట్టడం సాధ్యం కాదు గడచిన 21 రోజుల్లో వ్యాధి గురి అయినా తెలియక ఇతరులతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా సహజంగా జీవించడం కూడా వ్యాధి విస్తరణకు మూల కారణం అవుతుంది. మనకు సంబంధం లేకుండా ఎక్కడో దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది కాని ధరల పెరుగుదాలతో మనమందరం ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నాం. రాబోయే రోజుల్లో ఇలాంటి వైరస్ పట్ల ఎవరికి వారు ఎప్పటికప్పుడు ఆరోగ్య సంస్థ సూచనలను పాటిస్తూ చాలా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద గబ్బిలాలు ఉన్న అటవీ ప్రాంతాలు, పడుపాడిన భవనాలు, గబ్బిలాలు ఉన్న ఏరియాకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత స్వీయ నియంత్రణనే ఆరోగ్య రక్ష. డా యం. అర్. యన్. వర్మ, సీనియర్ జర్నలిస్ట్, సెల్ : 9848069524.

షాద్నగర్ నియోజకవర్గం లో
కల్తీ పత్తి విత్తనాలు పట్టివేత బిటి(111)

లాల్‌సింగ్ తండాలో భారీగా నిషేధిత పత్తి విత్తనాల స్వాధీనం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 12:రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం లాల్‌సింగ్ తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత హెచ్‌టీ కాటన్ పత్తి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు, షాద్‌నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 22.8 కిలోల నిషేధిత విత్తనాలను పట్టుకొని కేసు నమోదు చేశారు.జిల్లెడు చౌదరిగూడెం మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ)కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఫరూఖ్‌నగర్ ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, ఏఈఓ బొడ్డు వినయ్, షాద్‌నగర్ పోలీస్ సిబ్బంది, పంచాయతీ సభ్యులతో కలిసి లాల్‌సింగ్ తండాలోని ఓ ఇంటిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా పల్యావత్ కవిత నివాసంలో ఒక సంచిలో దాచిన 52 సిల్వర్ కలర్ ప్యాకెట్లలో సుమారు 22.8 కిలోల నిషేధిత పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. ప్యాకెట్లపై కంపెనీ పేరు లేదా విత్తనాల వివరాలు లేకపోవడం గమనార్హం.విత్తనాల గురించి విచారించగా, కొందుర్గ్ మండలం పాత అగిర్యాల గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళ తన ఇంట్లో ఈ విత్తనాలను దాచమని చెప్పిందని, కొంత డబ్బు వస్తుందనే ఆశతో వాటిని నిల్వ ఉంచినట్లు నిందితురాలు మండల వ్యవసాయ అధికారి ఎదుట వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.అధికారులు ఘటనా స్థలంలోనే సీజ్ పంచనామా నిర్వహించి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ల్యాబ్ పరీక్షల కోసం నమూనాలను సేకరించి, మిగిలిన విత్తనాలను షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఇలాంటి నిషేధిత, నకిలీ విత్తనాల వినియోగం రైతులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. ఫరూఖ్‌నగర్ ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 490/2026 కింద వివిధ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.నిషేధిత విత్తనాల విక్రయం, నిల్వపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

టీఎన్జీవో అధ్యక్షుని
మర్యాదపూర్వకంగా కలిసిన ఆయుష్ ఉద్యోగులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల జరిగిన బదిలీల్లో ఖమ్మం ఆయుష్ ప్రధాన ఆసుపత్రి ఫార్మాసిస్టుగా విధుల్లో చేరిన జి వీరయ్య టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ తినిపించి అభినందించారు. యూనియన్ కార్యక్రమాల్లో తమకు ప్రాతినిధ్యం కలిపించాలని కోరారు. యూనియన్ చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొంటూ బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఆయుష్ శాఖా నుండి టీఎన్జీవో సంఘానికి బలమైన నాయకత్వం ఉండేదని దాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. యూనియన్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారానికి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగానే కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్ ఎస్ జైపాల్ ను కూడా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సగుర్తి ప్రకాష్ రావు, హోమియో శాఖ ఫార్మసిస్టు జయశ్రీ, ఆయుర్వేద ఫార్మసిస్ట్ ఎల్ వజ్రమ్మ, యునాని ఫార్మసిస్ట్ పి సూర్య కళ, క్రాంతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో విద్యుత్ రంగ అభివృద్ధికి పెద్దపీట

: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి- పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు గత రెండున్నరేళ్లలో రూ.37.38 కోట్ల వ్యయం- పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం- రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం- తిరుమలాయ పాలెంలో 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, తిరుమలాయ పాలెం, నేటి శుభోదయ ::: ప్రజా ప్రభుత్వంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా కారణంగా పొలాలకు వెళ్లిన రైతులు పాముకాటుకు గురయ్యే వారని తెలిపారు. మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా మెరుగుదలకు పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇటలీ మేయర్ గా కమ్యూనిస్ట్



ఇటలీ, నేటి శుభోదయ ::: ఇటలీలో కమ్యూనిస్టుల పాలనలో ఉన్న అతిపెద్ద నగరంగా ఇప్పుడు మోల్వెట్టా నిలిచింది. కాల్వో డ్ మాన్యుయెల్ మినెర్విని, కమ్యూనిస్టు అభ్యర్థి, ఇటలీ పులియా ప్రాంతంలోని సుమారు 60,000 వేల జనాభా కలిగిన మోల్వెట్టా నగరానికి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన 67.47 శాతం ఓట్లతో ఘన విజయం సాధించారు. 36 ఏళ్ల మెకానికల్ ఇంజనీర్ అయిన మినెర్విని, కమ్యూనిస్టు రీఫౌండేషన్ పార్టీ సభ్యుడు. పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇవ్వడంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. అలాగే ఇటలీ అంతటా కార్మిక సమ్మెలు, కార్మిక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో మోల్వెట్టా, ఇటలీలో కమ్యూనిస్టుల పాలనలో ఉన్న అతిపెద్ద నగరంగా మారింది.యూరప్‌లో కమ్యూనిస్టు ఉద్యమానికి మరో ముఖ్యమైన విజయం అని చెప్పకతప్పదు.

సిపిఐ నేత నారాయణ దంపతుల అరుదైన నిర్ణయం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: జీవితాంతం సంపాదించిన మొత్తం ఆస్తిని వృద్ధాశ్రమానికి దానం చేయనున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ దంపతులు. సమాజ సేవే లక్ష్యంగా ఆస్తి విరాళం ప్రకటించిన సిపిఐ నాయకుడు. నిరాడంబర జీవనశైలికి మరోసారి నిదర్శనంగా నిలిచిన నారాయణ దంపతులు.వృద్ధుల సంక్షేమం కోసం ఆస్తి వినియోగించాలని నిర్ణయం తీసుకున్నారు. వృద్ధాశ్రమాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందించాలన్న సంకల్పం ఎంతో గొప్పది అని చెప్పక తప్పదు. రాజకీయాలకు అతీతంగా ప్రశంసలు అందుకుంటున్న నారాయణ దంపతులు.సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఆస్తి విరాళం వార్త. సంపాదించినదంతా సమాజానికే అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. సేవాభావం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిన నిర్ణయం. నేటి రాజకీయాల్లో అరుదైన ఉదాహరణగా అభివర్ణిస్తున్న నెటిజన్లు.వందలాది మంది వృద్ధుల జీవితాల్లో వెలుగు నింపనున్న విరాళం.ప్రజా సేవకే ప్రాధాన్యం ఇచ్చిన నారాయణ దంపతుల నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప ఆలోచనకు ప్రశంసల వెల్లువ పెరుగుతూనే ఉంది. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సిపిఐ నేత దంపతుల నిర్ణయం.

మా స్మశానవాటికకు మోక్షం ఎప్పుడు..

ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ డిమాండ్..

రాథోడ్, బోసకల్: గ్రామంలోని ఎస్సి స్మశానవాటిక ఏళ్లుగా కనీస సౌకర్యాలు లేక అధ్వాన్నంగా మారిందని, అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధికి నోచుకోలేదని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం స్మశానవాటికను సందర్శించిన ఆయన,ప్రహరీ గోడ లేక పశువులు,ముళ్ల పొదలతో నిండిపోయిందని తెలిపారు.రానున్న వర్షాకాలంలో బురద,రాత్రిపూట విద్యుత్ లైట్లు లేక అంతిమ సంస్కారాలు నిర్వహించడం మరింత కష్టంగా మారిద్దని వాపోయారు. మాదిగల స్మశానవాటిక కు ఇరుపక్కల ఉన్నటువంటి హిందూ స్మశానవాటిక,మా సోదరవర్గ(మాల) స్మశానవాటికలకు కల్పించిన సౌకర్యాలు మాకు కల్పించకపోవడం చాలా విచారకరం అని అన్నారు.“చనిపోయిన వారికి కూడా గౌరవంగా వీడ్కోలు చెప్పలేని పరిస్థితి ఉంది.ఇది దళితుల పట్ల వివక్ష కాక మరేంటి?” అని ఆయన ప్రశ్నించారు.స్మశానవాటికకు వెంటనే ప్రహరీ గోడ,సిమెంట్ రోడ్డు, నీటి వసతి,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బాల్యాన్ని కాపాడుదాం.. బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం!

బాలల హక్కుల పరిరక్షణకు సమాజం మొత్తం ముందుకు రావాలి: సురేష్ గౌడ్

రాథోడ్, ఖమ్మం:బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) మరియు పోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో స్థానిక త్రివేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ గౌడ్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ దేశంలో ఇప్పటికీ ఒక ప్రధాన సామాజిక, ఆర్థిక సవాలుగా కొనసాగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు, బలవంతపు పరిస్థితుల కారణంగా లక్షలాది మంది పిల్లలు విద్యకు దూరమై తమ బాల్యాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, తయారీ, సేవా రంగాలు, గృహ పనుల్లో బాలలను ఎక్కువగా వినియోగిస్తున్నారని తెలిపారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కృష్ణవేణి మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు శాఖపరంగా విస్తృత చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా బాల కార్మికులను గుర్తించి రక్షిస్తున్నామని, బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిసినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బాలల సంక్షేమ కమిటీ సభ్యుడు లక్ష్మయ్య మాట్లాడుతూ పేదరికం, సామాజిక ప్రతికూల పరిస్థితులు, వెట్టి చాకిరి వంటి అంశాలు బాల కార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. కఠిన చట్టాల అమలు, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, సామాజిక భద్రతా పథకాల ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్‌లైన్ 1098 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బాల కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కార్మిక, పోలీసు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో బాలలను రక్షించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్‌వర్క్ ద్వారా 2023 నుంచి 2026 మార్చి వరకు దేశవ్యాప్తంగా 1.45 లక్షల మందికి పైగా పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించామని వెల్లడించారు.త్రివేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య అందించేందుకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విద్యాసంస్థలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శోభారాణి, రాందాస్, రవిచంద్ర, రవీంద్ర, భాస్కర్, కరుణాకర్, వెంకటేష్, మాన్సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని నూతన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని ఎస్సై ని జి.నరేష్ ను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై ని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్, చింతకాని మండల కార్యదర్శి బొడ్డు రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు, మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య,పొనుగంటి రత్నాకర్, తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, తిర్లాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గడ్డం శీను, చాట్ల సురేష్, మత్కేపల్లి నామవరం మాజీ సర్పంచ్ కొండ గోపి, కోమట్ల గూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు, జమలయ్య, అయ్యారి సాయి, సామినేని అప్పారావు, కోటయ్య సొసైటీ డైరెక్టర్, బిందెల శ్రీను, కొండలు, కొడుమూరు ఉపసర్పంచ్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం బి జె పి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం

(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) జూన్ 12: భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు చౌటుపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పణ.ఈ రోజు సిరికొండ మండల తహసీల్దార్ గారికి భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.వరి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో ఉన్న సాంకేతిక సమస్యలు, యూరియా అందుబాటులో లేక రైతులు పడుతున్న ఇబ్బందులను తహసీల్దార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. రైతులు యాప్‌లో బుక్ చేసుకున్నప్పటికీ సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.అదేవిధంగా, యూరియా పంపిణీని మరింత పారదర్శకంగా నిర్వహించి, స్థానిక సొసైటీలు మరియు ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపించాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ప్రారంభం

బోనకల్, నేటి శుభోదయ :::బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం కంప్యూటర్ ను సర్పంచ్ కూతురు రుద్విక స్విచాన్ చేసి ప్రారంభించింది. పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, ఇన్వర్టర్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, కొండేటి అప్పారావు, మార్కపూడి రజిని, కార్యదర్శి మొగిలి శివశంకర్, గ్రామ పెద్దలు ఏదునూతల నరసింహారావు, సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, పొన్నం నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ వర్కర్ బోయన సుధాకర్ పాల్గొన్నారు.

ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి

- కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్- బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు- కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

ఖమ్మం, ఏదులాపురం మున్సిపాలిటీ, నేటి శుభోదయ ::: కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

- 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం, దొంగదారి చర్య

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

నిన్న ఓట్లు, నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు.

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ కి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

- సీబీఐ, ఈడీలతో బెదిరింపు రాజకీయాలు

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడు కుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - గత రెండున్నరేళ్లలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు- రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు- రైతు సంక్షేమానికి పెద్దపీట,రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లలో రికార్డు - వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో కల్యాణలక్ష్మి, సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంపు, గురుకులాల్లో కాస్మాటిక్ ఛార్జీలను 200 శాతం పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పేర్కొన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా సాయాన్ని ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు.గత ప్రభుత్వం వరి కొనుగోళ్లను నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్న మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తోందన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేకపోయినా ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు సుమారు 72 వేల ఉద్యోగాలను కల్పించినట్లు వెల్లడించారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల వైద్య చికిత్సల కోసం రూ.1,034 కోట్ల సహాయాన్ని అందించామని పేర్కొన్నారు.రాబోయే రెండున్నర సంవత్సరాల్లో కూడా మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని అనుకూలమైన పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పేరం రత్తమ్మకు మెరుగైన వైద్యం అందించాలి

: న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్- భౌతిక దాడి చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రత్తమ్మ నీ పరామర్శించిన న్యూడెమోక్రసి నాయకులు

ఖమ్మం, నేటి శుభోదయ :::తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం పేరం రత్తమ్మ అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మద్యం మత్తులో భౌతిక దాడి చేశారు. ఆమె తీవ్ర గాయాలతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెని పరామర్శించ డానికి వెళ్లిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలే పొంగు నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాన్, జిల్లా నాయకులు మోహన్ రావు తదితరులు పరామర్శించి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.

పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం

- పోలీస్ సిబ్బందికి గుండె వైద్య పరీక్షలు : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్యానికి పోలీస్ శాఖ ప్రాధాన్యమిస్తోందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఈసీజీ, టూడీ ఈకో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే విధులను సక్రమంగా నిర్వహించగలుగుతారని, కుటుంబంలో ప్రశాంత ఉంటుందన్నారు. స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొనే ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు, ప్రాణాంతక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన గుండె వైద్య పరీక్షలు ఈసీజీ,టూడీ ఈకో పరీక్షలను యశోద వంటి ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, సిబ్బందికి ఈ ఆరోగ్య ప్రొఫైల్స్‌ను అందిస్తున్నాయట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ యశోద హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు భరత్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వినయ్ కుమార్, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్ సాంబశివరావు పాల్గొన్నారు.



పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలి

- ఇహెచ్ఎస్ నిబంధనలు రూపొందించి వెంటనే అమలు చేయాలి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పిఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, 2023 జులై నుండి అమలు కావాల్సిన నూతన పీఆర్సీ 35 నెలల కాలం పూర్తి అయినందున ప్రభుత్వం వెంటనే నివేదికను తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల విధివిధానాలు రూపొందించి వెంటనే ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా కార్యాలయంలో శుక్రవారం షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన 15 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న ఐదు వాయిదాల డిఎ లను ప్రకటించాలని,హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధ రించాలని,2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, బోధించే సబ్జెక్టులలో టెట్ పరీక్షలు నిర్వహించాలని, సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, బుర్రి వెంకన్న,షమి,రాంబాబు, రాందాస్, నర్సయ్య, నాగేశ్వరరావు, నిర్మలకుమారి,వలీ, రామకృష్ణ,ఉద్దండ్,పద్మ, విజయ్,కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరెడ్డి, ప్రశాంతి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నాయకత్వంలో

ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ బృందం

మైనర్ బాలికపై దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అమానుష, ఘోరమైన ఘటనను భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) ఖమ్మం జిల్లా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయమై బీఆర్ఎస్ ఎం ఎల్ సి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ నాయకత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం శుక్రవారం ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది.సభ్య సమాజాన్ని తీవ్రంగా కలచివేసిన ఈ ఘటనలో బాధిత బాలికకు తక్షణమే న్యాయం చేయాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ బృందం డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల ఈ సందర్భంగా వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా కేసును ఫాస్ట్-ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలని, బాధిత బాలికకు ప్రభుత్వం తరపున అవసరమైన వైద్య, ఆర్థిక, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత తక్షణమే కల్పించాలని, భవిష్యత్తులో జిల్లాలో ఇలాంటి దారుణమైన ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు, బాలికల రక్షణ కోసం గట్టి నిఘా, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టళ్లు, అపార్ట్‌మెంట్‌లు, ఇతర ప్రాంతాలలో బాలికల, మహిళల భద్రతకు సంబంధించి ప్రత్యేక నిఘా ఉంచాలని, పోక్సో చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, బాలల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయాలని కోరారు. నేరస్థులు ఏ స్థాయిలో ఉన్నా వదలకుండా, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం ద్వారానే సమాజంలో నేరగాళ్లకు గట్టి హెచ్చరిక పంపినట్లవుతుందని బీఆర్ఎస్ బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో పాటు మాజీ బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, నాయకులు రెంటాల ఆనంద్, దర్గయ్య, బలుసు మురళీకృష్ణ, లింగనబోయిన సతీష్, మహమ్మద్ రఫీ, పగడాల నరేందర్, యలమద్ది రవి, గవర్రాజు శంకర్ రాజు, పటేటి సాయి, పోలూరి రామ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో

భాగంగా ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చివరి రోజు అయిన 99వ రోజున శుక్రవారం ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మార్కెట్‌కు వచ్చిన ప్రజలకు మొత్తం 200 జనపనార (జూట్) సంచులను పంపిణీ చేయడంతో పాటు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పర్యావరణ హితమైన కంపోస్టబుల్ సంచులను కూడా అందజేశారు.ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వల్ల పర్యావరణానికి కలిగే హానికర ప్రభావాలు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ల వినియో...

తాలిపేరు ఎడమ కాలువలో

నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి..

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12, (నేటి శుభోదయ), దుమ్ముగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువతో పాటు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి సరఫరా, వైద్య సేవల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మొదటగా వీరభద్రపురం గ్రామం పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించిన కలెక్టర్, కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతుండగా, ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీల ద్వారా సుమారు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాలువలో పెరిగిన గడ్డి, చెత్త, పూడికను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, సేవల నిర్వహణను పరిశీలించారు.ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీకి అనుసరిస్తున్న విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔషధ నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించారు.పాముకాటు, తేలు కాటుకు గురైన రోగులకు అవసరమయ్యే అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం, అనుసరించే వైద్య ప్రోటోకాల్ పై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ అశోక్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ జానీ, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణ ప్రతి వాహనదారుడు

తప్పనిసరిగా ధరించాలి: ఎస్సై రామకృష్ణ

సిరికొండ, జూన్ 12, (మన వార్త ప్రతినిధి):(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 11:ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవాలని సిరికొండ ఎస్సై రామకృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని చిమన్‌పల్లి గ్రామంలో గ్రామస్తులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక మంది ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ముఖ్యంగా తలకు గాయాలు కాకుండా ఉండేందుకు హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు మరియు వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని సూచించారు. లేదంటే ఖాతాల్లోని నగదు మోసగాళ్ల చేతుల్లో పడే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం నర్సయ్య, ఉప సర్పంచ్ ఏనుగు రాజేందర్, కార్యదర్శి అన్వేష్, సురని రాజు, మిల్క్ మహేష్, అల్మాల నరేష్, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రామిక నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు: డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్

నేరెడ్ మెట్ , జూన్ 12:మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్ కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని శ్రామిక నగర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్ తెలిపారు. కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.శ్రామిక నగర్‌లోని జూన్ రోజర్ స్కూల్ సమీపంలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల సమీపంలోని ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అలాగే పాఠశాల ముందు రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పక్కకు తరలించడం వంటి కీలక సమస్యలను స్థానికులు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యలన్నింటినీ గతంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాగ్యనందరావు, మహమ్మద్ సాదిక్‌లు శ్రామిక నగర్ కాలనీలో పర్యటించి స్థానిక కమిటీ సభ్యులతో కలిసి సమస్యలను పరిశీలించారు. అనంతరం వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి మరోసారి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రామిక నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి హమీద్, మహిళా నాయకురాలు చల్ల లీలావతి, కోశాధికారి కొంతం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్, సభ్యులు ఆశీర్వాదం, మొహమ్మద్ కరీం తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, కాలనీ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు రావడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల

అధ్యాపకుడికి ఐ ఐ టీ మద్రాస్ -- నేప్టాల్ శ్యామ్ అవార్డు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు డి. హతిరామ్ ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేప్టాల్ శ్యామ్ కార్యక్రమం ద్వారా ప్రతిష్టాత్మకమైన మోటివాంటేడ్ లెర్న్ ర్ అవార్డు- 2026ను అందుకున్నారు. అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోని ఆధునిక అంశాలపై నిరంతరం అధ్యయనం చేస్తూ అనేక నేప్టాల్ ఆన్‌లైన్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఐఐటీలు, దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల అధ్యాపకులతో పోటీపడి ఈ అవార్డు సాధించడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించాలంటే అధ్యాపకులు నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి. హతిరామ్ సాధించిన ఈ గుర్తింపు కళాశాల అధ్యాపక బృందం ప్రతిభకు నిదర్శనం. విద్యార్థులకు సాంకేతికంగా మరింత మెరుగైన బోధన అందించడంలో ఇది ఎంతో ఉపయోగ పడుతుంది" అని అన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, "దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ మద్రాస్ నుంచి ఈ అవార్డు అందుకోవడం కళాశాలకు ప్రత్యేక గౌరవం. అధ్యాపకులు నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని" సూచించారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి అని నేప్టాల్ శ్యామ్ వంటి కార్యక్రమాలు అధ్యాపకులకు ప్రపంచస్థాయి విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ అవార్డు కళాశాలలోని ఇతర అధ్యాపకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ నిరంతర అధ్యయనం, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి కలిగిన అధ్యాపకులు మాత్రమే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చగలరు. ఈ ఘనత కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చార్యులు , డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి,సురేష్ పాల్గొన్నారు.

ఎంవీఓ కార్యలయంలో బస్సుల తనిఖీ

వైరా, నేటి శుభోదయ ::: వైరా మోటార్ వెహికల్ యూనిట్ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు ఫిట్నెస్ లను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభిస్తుండటంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల స్కూలు బస్సులు ఫిట్నెస్లు తనిఖీలు నిర్వహించారు.స్కూల్ బస్సుల్లో సరైన పత్రాలతో పాటు, హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసుకోవాలని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. కాలం చెల్లిన బస్సులను నడపవద్దని, ఫిట్నెస్ లేని బస్సులను నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన యజమానులు రోడ్డు భద్రత పాటించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, టూవీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య

మహాసభ మహిళా కార్యదర్శిగా నూకల అన్నపూర్ణ

నియామక పత్రం అందించిన.రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని.పలువురు అభినందనలు



వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యదర్శిగా వైరా కి చెందిన నూక లఅన్నపూర్ణ ను నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని హైదరాబాదులో శుక్రవారం అందజేశారు. నూకల అన్నపూర్ణ వార్డు మెంబెర్ గా వైరా లయన్స్ క్లబ్ సెక్రటరీగా ఆర్య వైశ్య మహా సభ మండల సభ్యురాలుగా వాసవి వనిత క్లబ్ నిర్వాక రాలుగా వాసవి నట రాజ భక్త బృందం లో భజన కార్యక్రమాలు ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ వైరా మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలుగా పనిచేశారు. రాజకీయాల్లో కూడా తనకంటూ మంచి పేరును కూడా సంపాదించుకున్నారు. అదేవిధంగా వాసవి మాత, ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన రీతిలో మాట్లాడుతూ ప్రజలని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా నూకల అన్నపూర్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, ఆర్యవైశ్య పెద్దలు పెట్టుకున్న నమ్మకంతో పని చేస్తానని , ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలు అందరికి చేరే విధంగా చూస్తానని ఆమె తెలిపారు. మహిళా సంఘ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులు అయిన నూకల అన్నపూర్ణ ను పలువురు హర్షం ప్రకటించి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, బొగ్గవరపు సునీత, సుగ్గల మాధవి ,రాయపూడి రజిని, రంగా వాసవి, రాయల అన్నపూర్ణ, రాయల రోజా, మిట్టపల్లి సుధా ,మిటపల్లి రాజ్య లక్ష్మి, కొప్పురావూరి ఝాన్సీ ,మిట్టపల్లి మహాలక్ష్మి, గజ్జల మణి, రంగా సుశీల, నూకల వాణిశ్రీ, మిట్టపల్లి మంజుల, సత్య వాణి, పెరుమాళ్ళ పద్మావతి, వనమా మాణిక్యమ్మ, కొదుమూరు భాగ్య లక్ష్మి, నాళ్ళ నాగ మల్లేశ్వరి తదితరులు అభినందనలు తెలియ చేశారు.

పోలీస్ అభ్యర్థుల సమస్యల

పరిష్కారానికి పోదేం వీరయ్యకి వినతిపత్రం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12, (నేటి శుభోదయ),తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామకాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్యకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై అభ్యర్థుల వయోపరిమితిని 37 సంవత్సరాలకు పెంచాలని, అలాగే రూ.20,000 పోలీస్ నియామక నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.గతంలో నియామకాలలో జరిగిన జాప్యాలు, కోవిడ్ ప్రభావం మరియు ఇతర కారణాల వల్ల అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని పోదేం వీరయ్య హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ నియామకాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల నూతన

ఎస్సై సుమలతకు బిజెపి నాయకుల సన్మానం

(నిజామాబాద్ రూరల్ ఇందల్వాయి నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 12: ఇందల్వాయి మండలానికి నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ సుమలత గారిని ఇందల్వాయి మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి) శాఖ తరపున నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ గురించి ఎస్సై గారితో నాయకులు చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడు జిల్లేల్ల శ్రీనివాస్ , జిల్లా నాయకులు నాయుడి రాజన్న, తన్నీరు శ్రీనివాస్, సర్పంచ్‌లు కన్నె రాజేందర్, జగత్ సింగ్, ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ చారి, మోహన్ రెడ్డి, గంగారం, సక్కి లక్ష్మీనారాయణ, అశోక్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, భాస్కర్, మహేందర్, నడిపి రాజు మరియు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగర టైలర్స్ అసోసియేషన్ కి నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శిగా పులి ప్రభాకర్ పుట్టా రవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో నగర టైలర్స్ అసోసియేషన్ కి అట్టహాసంగా బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించగా టైలర్స్ స్ట్రీట్ ఎన్నికల నిర్వహ కమిటీ పెద్దలు ఎక్సపో టైలర్ పాపారావు, టిప్ టాప్ టైలర్ శ్రీను, ఆర్ వి ఆర్ టైలర్ నర్సింహా రావు సమక్షంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పులి ప్రభాకర్, పుట్టా రవి లను ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు కమిటీ సభ్యులు అంతా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువులతో అభినందించారు.అదే విధంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ టైలర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు పులి ప్రభాకర్ తో పుట్టా రవి కలిసి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జానకి రామయ్య,బోసు,వనం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ ఉమారాణికి ఘనంగా నివాళులర్పించిన గాంధీ, వీరభద్రం

మహబూబాబాద్, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం వాస్తవ్యులు కాసర్ల నాగేశ్వరరావు సతీమణి,ఆకుల సురేష్ చిన్నమ్మ (పిన్ని) ఉమారాణి ఈనెల 2వతేదీ మంగళవారం స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా ఆమె దశదిన కర్మకాండను శుక్రవారం వారి స్వగృహంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట రాజశేఖర్,శెట్టి వెంకన్న,చింతల సత్యం,ఆకుతోట నాగన్న,ఆకుతోట సత్యం,కాసర్ల ఉపేందర్ తదితరులు దివంగత ఉమారాణి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. స్వర్గీయ ఉమారాణి భర్త నాగేశ్వరరావు, ఆమె కుమారులు-కోడళ్లు సురేష్-కళ్యాణి,వీరేందర్-నాగమణి వారి కుటుంబ సభ్యులను గాంధీ, వీరభద్రం తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన విజయవంతం

తిరుమలాయపాలెం/ జూన్ 12/ నేటి శుభోదయ:తిరుమలాయపాలెం మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.తిరుమలాయపాలెంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ౩+చోణజ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్పత్తి మరియు నిర్వహణ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం, అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులకు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకాల వర్షానికి కూలిన ఇళ్లు

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం రాత్రి కురిసిన ఆకాల వర్షం కు ఇళ్లు కూలిపోయాయి. ప్రహరీ గోడలు పడిపోయాయి. రహదారులు చిత్తడిగా మారాయి. నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి లో తుమ్మా నాగయ్య ఇంటి ప్రహరీ గోడ నేలమట్టమైంది. నిరుపేద కుటుంబం కావునా ప్రభుత్వం ఆర్థిక సహాయం ను అందించాలని పలువురు కోరారు. మండలం లోని కోనాయిగూడెం లో బిందె చిరంజీవి అనే నిరుపేద కు చెందిన శిథిలావస్థకు చేరటంతో రాత్రి కురిసిన వర్షం కు ఇంటి ముందు బాగం పడిపోయింది. చిన్న పిల్లలతో ఆ కుటుంబం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. చెన్నారం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో చిన్న పాటి వర్షం కు చిత్తడిగా మారాయి.

రోడ్డుపై పడిన చెట్టు పట్టించుకోని ఆర్ బి అధికారులు

(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 12:సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామ శివారులో ఇటీవల కురిసిన గాలి, వర్షం కారణంగా ఓ ముళ్ల చెట్టు రోడ్డుపై ఒరిగింది. దీంతో సిరికొండ--కామారెడ్డి రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజు ఇదే రోడ్డు పై అధికారులు బాధ్యులు వెళ్తూ వస్తు ఉంటారు కానీ పట్టించుకోకపోవడం శోచనీయం ?సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించి, రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారుడిలీట్ చేయండి నేను పెడతాను

గుడిసెలలో నివసిస్తున్న వారి స్థితిగతుల పై సర్వే



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గ్రామీణ ప్రాంతాలలో పూరి గుడిసెలలో నివసిస్తున్న వారి స్థితిగతుల పై ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టింది. నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి తండా లో శుక్రవారం ఎంపీడీఓ యం.యర్రయ్య సర్వే ను ప్రారంభించారు. గుడిసెలలో ఎంత కాలం ఉంటున్నారు. ఎంత మంది ఉంటున్నారు. వారి జీవన విధానం ఏమిటీ ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తే నిర్మాణం చేసుకోగలరా వారికి ఉన్న వనరులు ఇతరత్రా అంశాల పై గుడిసె గుడిసె కు వెళ్లి క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.యర్రయ్యమాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ గుడిసెలలో నివసిస్తున్న - వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. వీరిలో అర్హత కలిగిన వారి జాబితా ను జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయిలో గుడిసె గుడిసె ను పరిశీలించ నున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయం రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఆకుల సురేష్

ఖమ్మం టౌన్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం శివాయిగూడెం వాస్తవ్యులు బాణోత్ రాందాస్-కాళి దంపతుల కూతురు తేజస్విని, కుమారుడు మహేష్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక శుక్రవారం జరిగింది.వారి స్వగృహంలో జరిగిన ఈ వేడుకకు ఆకుల సురేష్,నరేష్,భార్గవ్, రవి,వెంకటేష్,రాజా,రాజు,ఉపేందర్ తదితరులు హాజరై అక్షింతలు వేసి తేజస్విని, మహేష్ లకు తమ ఆశీస్సులు అందజేసి,వారి తల్లిదండ్రులు రాందాస్,కాళిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ప్లాట్ఫారం మీద బ్రతికే కార్మికుల పై పంచాయతీ కన్ను

- కార్మికులకు అన్యాయం చేసే ఉద్దేశం మార్చుకోవాలి : మాస్ లైన్

దమ్మపేట, నేటి శుభోదయ ::: పంచాయతీ వ్యవస్థ ప్లాట్ఫారం మీద బ్రతికే కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పండూరి వీరబాబు హెచ్చరిస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం దమ్మపేట రోడ్డు ఇరువైపులా పొట్టకూటికోసం డ్రైనేజీ మీద షాపులు పెట్టుకొని బ్రతికే కార్మికుల మీద పంచాయతీ కన్ను వేసి తక్షణమే ఖాళీ చేయాలని ప్రతి ఒక్క షాపుకు నోటీసులు పంపించారు. అంటే కార్మికులను వారి కుటుంబాలను రోడ్డు మీద పడేవేయాలని నిర్ణయించుకుందా అని ప్రశ్నిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్లాట్ఫారం మీద బ్రతికే వారిని వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు పరిస్థితి ఏంటి? వారి జీవనోపాధి ఏంటి అని అన్నారు కార్మికుల మీద కాదు మీ ప్రతాపం బడా బాబులు రోడ్డు పక్కల స్థలాలు ఆక్రమించుకున్న దొంగ పట్టాలు పుట్టించి వారి సొంత స్థలాలు లాగా చలామణి అవుతున్న వారి మీద చూపించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సంతపాకల స్థలంలో షెడ్యూల్ నిర్మించి ప్లాట్ఫారం మీద బ్రతికే వారికి ఆసరా కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లల్లో ఎన్నో అవతవకలు ఉన్నాయి ఇల్లు లేని వారి కంటే ముందుగా ఇల్లు ఉన్న వారికే రెండు మూడు ఇల్లు ఇవ్వడం వడ్డీ వ్యాపారస్తులకు పార్టీ కొమ్ము కాసే వారికి తప్ప, ఇల్లు లేని వారికి మొండిచేయి చూపించారు ఇది ఒక ఎత్తు అయితే చనిపోయిన వారికి ఇల్లు కేటాయించడం ఇది మరీ విద్దూరమన్నారు. మంత్రి శీనన్న మీరు చెప్పిన మాటలకు చేసే పనికి ఒక్కటి కూడా పొంతన లేవు గత ఆయాంలో ఇల్లు ఉన్న వారికి సర్వే చేసి అట్టి వారికి ఇల్లు ఇవ్వబొమన్నారు. అన్నా మరి మీ అనుచరులు దమ్ము పేటలో ఇల్లు లేని వారికి న్యాయం చేయకుండా వారికి వారే దోచుకుంటున్నారు ఇది ఎక్కడ న్యాయమని మండిపడ్డారు. ఇక్కడ డ్రైనేజీల మీద బ్రతికే వారిని ప్రత్యామ్యాయం చూపించాక అప్పుడు తొలగించమని అట్టి విధంగా కాకుండా వారిని వెంటనే తొలగిస్తే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరిస్తున్నారు.

సమాచార హక్కు చట్టం-2005 పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం

నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ప్రతినిధిసమచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజ్ సార్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులంతా కలిసి ప్రతీ మండలంలో మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో,ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మరియు అప్పిలేట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) ల యొక్క సమాచారం వారి ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని , అన్ని సంస్థలల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పెట్టుకున్న ప్రతీ పౌరుడికి కోరిన సమాచారాన్ని నిర్దీత సమయంలో సరైన సమాచారం అందించాలని , ప్రజలకు చట్టం పై అవగాహన కల్పించడానికి తగిన కార్యక్రమాలు చేపట్టాలని, సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయి లో అమలు అయ్యేలా సహకరించాలని కోరాము. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎక్సుగిటీవ్ మెంబర్ భారత కవి కనకాంబరం మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్దార్ మరియు సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ ,సంగారెడ్డి జిల్లా సెక్రటరీ బండి పురుషోత్తం , సంగారెడ్డి జిల్లా సెక్రటరీ మొహమ్మద్ షాదుల్ గారు,సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జ జా రాములు గారు,లితదితరలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులను గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏ డి ఏ లక్ష్మి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:స్టాక్ రిజిస్టర్ ల పరిశీలన.... వ్యవసాయ పనులు జోరందుకున్న వేళ, అదును చూసి అధిక ధరలకు ఎరువులను అమ్మి సొమ్ము చేసుకోవాలని అనుకునే ఫర్టిలైజర్ డీలర్లను కట్టడి చేసేందుకు సంగారెడ్డి జిల్లా ఏడిఏ లక్ష్మి సదాశివపేటలోని పలు పలు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనకి చేశారు. డీలర్ల మాయ మాటలు నమ్మి నకిలీ విత్తనాలు కొని మోసపోకూడదని వ్యవసాయ అధికారుల సూచనల పాటించి అధిక దిగుబడులు సాధించాలని సంగారెడ్డి ఏడిఏ లక్ష్మి అన్నారు. శుక్రవారం నాడు సదాశివపేట వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి పలు ఫర్టిలైజర్ షాప్ లను, గోడౌన్లను తనిఖీ చేశారు .. విత్తనాలు కానీ ఎరువులు కానీ రైతులకు సరిపడా స్టాకు ఉన్నదని రైతులు అదైతే పడాల్సిన అవసరం ఏమీ లేదని వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. రైతులు యూరియా కోసం ఫర్టిలైజర్ దుకాణాల ముందు గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ని తీసుకువచ్చిందని దీని ద్వారా డీలర్ల వద్ద స్టాకు వివరాలను తెలుసుకొని రైతులు వారి ఇంటి వద్ద నుండే యాప్ ద్వారా కొనుగోలు చేయవచ్చునని వారు తెలిపారు. బుక్ చేసుకున్న 36 గంటలలో ఎరువులను తీసుకు వెళ్ళవలెనని లేనిచో ఆ బుకింగ్ రద్దు అయి తిరిగి ఆ స్టాక్ మొత్తం డీలర్ వద్ద నమోదు అవుతుందని తెలిపారు. గ్రోమోర్ ఎరువుల దుకాణంలో 20-20 ఎరువుల బస్తా 1500 రూపాయల విలువగలవి 93 బస్తాల స్టాకు కు సంబంధించి వివరాలను రిజిస్టర్ లలో పరిశీలించారు. రైతులు ఎరువులను కొని కూడా రవాణా సదుపాయం అందుబాటులో లేకపోవడంతో ముందుగా తీసుకు వెళ్లడం లేదని దాని వలన వారి ఎరువులు గోడౌన్లో ఉండడంతో స్టాకుఅధికంగా కనిపిస్తుందని షాపు యజమాని తెలిపారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరలకు అమ్మిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు ఏ డి ఏ లక్ష్మి హెచ్చరించారు. సత్య సాయి ఫర్టిలైజర్, గ్రోమోర్, కొత్త రమేష్, శ్రీ శక్తి ట్రేడింగ్ కంపెనీ దుకాణాలను గోడౌన్లను ఏవో రమేష్ తో కలిసి ఏ డి ఏ లక్ష్మి తనిఖీ చేశారు. వీరి వెంట మంజీరా రైతు సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ మరియు వెంకట్రావు రైతులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం "దిశా" కమిటీలో సర్పంచ్ లకు పెద్దపీట

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండేలా ప్రాధాన్యమిస్తూ ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా అభివృద్ధిలో స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశా) కమిటీకి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఐదుగురు సర్పంచ్ లకు చోటు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పర్యవేక్షణ ఉండేలా వీరి నియామకంలో ప్రత్యేక చొరవ ప్రదర్శించారు. - దిశా కమిటీ సభ్యులు వీరే భుక్యా సునీత (సర్వారం, సుజాతనగర్ మండలం), బానోత్ శారద (రేపల్లెవాడ, ఇల్లందు మండలం), కోర్స రాజేష్ (తిరుమలకుంట, అశ్వారావుపేట మండలం), కల్లూరి ఆదినారాయణ (నారాయణరావుపేట, దుమ్ముగూడెం మండలం), మద్దెల సమ్మయ్య (పొట్లపల్లి, పినపాక మండలం).- అణగారిన వర్గాలకు అవకాశాలు ఐదుగురు గ్రామ పంచాయతీ సర్పంచులకు చోటు దక్కగా..ఇందులో ఇద్దరు మహిళా సర్పంచులు ఉండటం విశేషం. గ్రామీణ స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న ఎంపీ సంకల్పానికి ఈ నియామకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయంటూ జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఖమ్మం ఘటనపై బీజేపీ దిగజారుడు రాజకీయాలు

- తీవ్రంగా మండిపడ్డ చింతకాని బిఆర్ఎస్ నాయకులు

ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మంలో మైనర్ బాలికపై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్యాయత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దీనిని అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలపై శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండిపడ్డారు.మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని టార్గెట్ చేస్తూ వారిపై బురద జల్లడమే ధ్యేయంగా బీజేపీ సాగిస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ సందర్భంగా నాయకులు తీవ్ర స్వరంతో ఖండించారు.కేంద్ర హోం సహాయ మంత్రి కొడుకు విషయంలో మా నాయకులు ప్రశ్నించిన తీరును తట్టుకోలేకే ఇప్పుడు ఖమ్మం ఘటనను అడ్డుపెట్టుకుని కేటీఆర్ , ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై వ్యక్తిగత కక్షతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.ఆడపిల్లకు అన్యాయం జరిగితే నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడటం విడిచిపెట్టి, దానిని రాజకీయ అవకాశంగా మార్చుకుని పబ్బం గడుపుకోవడం బీజేపీ నేతల సంస్కారహీనతకు అద్దం పడుతోంది.మైనర్ బాలికపై పోక్సో కేసు నమోదైన విషయాన్ని కూడా రాజకీయం చేస్తూ, సమాజంలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. ఇలాంటి నీచమైన పోకడలను తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదు. బీజేపీ నాయకులకు హెచ్చరిస్తున్నాం, ఇప్పటికైనా మీ పిచ్చి పద్ధతులు, సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న చెడు ప్రచారాలు మానుకోండి. భవిష్యత్తులో కూడా ఇలాగే సంస్కారం లేకుండా ప్రవర్తిస్తే వీధుల్లో తిరగనివ్వం, ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు .ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మాజీ సర్పంచ్ తిరుపతి కొండలు, బిఆర్ఎస్ ఎస్ సి సెల్ నాయకులు దర్శ బాలకృష్ణ,కొల్లి బాబు,ఐతం ఆదినారాయణ,ముప్పిడి వెంకన్న, నాదెండ్ల వెంకటేష్,పతంగుల వెంకన్న, జిల్లపల్లి అశోక్, గోపి, ఆనంద్, మధు, నాగరాజు, సురేష్, క్రాంతి కుమార్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన టీజిఐఐసి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

విజేతలకు బహుమతులు

అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎం.డి శశాంక

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:గచ్చిబౌలి ఐ.ఎస్.బి లో ఘనంగా ముగింపు వేడుకలురెండు రోజుల పాటు ఘనంగా జరిగిన టీజిఐఐసి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ మూడో రోజైన శుక్రవారం ఉద్యోగుల సాంస్కృతిక వేడుకల తో ముగిసింది. శుక్రవారం గచ్చిబౌలి ఐఎస్ బి లోని ఖేంకా ఆడిటోరియం లో

ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల లో టీజిఐఐసి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాన్స్ లు చేస్తూ , పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం రెండురోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో గెలిచిన విజేతలకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎండీ శశాంక లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు వీలైనప్పుడల్లా తమ హాబీ లకు పదును పెట్టాలని, తద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీజిఐఐసి ఈడి లు పవన్, వీరారెడ్డి లతో పాటు సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తోపాజి ప్రమాణ స్వీకారం

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డికి చెందిన తోపాజి అనంత కిషన్ హైదరాబాద్లోని చంపాపేటలో ఉన్న సామ సరస్వతి గార్డెన్ శనివారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సమక్షంలో తోపాజి అనంత కిషన్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంత కిషన్ మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు

పాలేరు,ఖమ్మం నియోజక వర్గాల బూత్ లెవెల్ ఏజెంట్ల కు శిక్షణ తరగతులు

- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్

ఖమ్మం , నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పాలేరు నియోజకవర్గ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటీ చైర్మన్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సమగ్ర ఓటర్ జాబిత సవరణ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికునివలె పనిచేయాలని, సీనియర్ కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని తద్వారా గ్రామాలలోని 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి, కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని తెలిపారు. 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్.బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి. పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నివ్వులు చేరిగారు. ఏదులాపురం మున్సిపాలిటీ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

- 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం, దొంగదారి చర్య

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

- నిన్న ఓట్లు, నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ గారికి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

- సీబీఐ, ఈడీలతో బెదిరింపు రాజకీయాలు

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ గారు బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చినారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా శిబిరం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ బూత్ లెవెల్ ఏజెంట్ల కు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్,కోసూరి ప్రసాద్, ఏలూరీ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా నిలవండి

రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.

విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేత.

మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్.

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో భాగంగా ఈ రోజు తేది: 12.06.2026న సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ నిర్వహించారు.ఈ సందర్భంగా అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఇన్వెస్టిగేషన్‌లో సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి, వారికి భరోసా కల్పించాలన్నారు.ఎస్.హెచ్.ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామానికి విలేజ్ పోలీసు అధికారిని నియమించాలని, ఆయా గ్రామాలలో రౌడీ షీటర్లు, కేడీలు, సస్పెక్ట్‌లను తరచూ తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాలలో ముందస్తు సమాచారాన్ని సేకరించి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలన్నారు.సబ్ డివిజనల్ పోలీసు అధికారులు తమ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించి, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "పాపిలాన్ డివైస్"లను వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్‌ప్రింట్లు సేకరించాలన్నారు.నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, ప్రతి గ్రామంలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద, వివిధ కులాలు, మతాలకు చెందిన ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, ధాబాలు, పెట్రోల్ బంకులు తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు చేశారు.వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి కాష్ రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా తమ తమ పోలీసు స్టేషన్లలో సిబ్బంది ప్రతిభను గుర్తిస్తూ ప్రశంసాపత్రాలకు సిఫారసు చేయాలని ఎస్.హెచ్.ఓలకు సూచించడం జరిగింది. అనంతరం ఎస్.హెచ్.ఓ వాహనాల కండిషన్‌ను తనిఖీ చేస్తూ, ప్రతి వాహనానికి క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించి, పూర్తి స్థాయి పనితీరులో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే కిట్లు ఎల్లప్పుడూ వాహనంలో అందుబాటులో ఉండాలని అన్నారు. వాహనాలను పరిశుభ్రంగా ఉంచిన డ్రైవర్లకు ఎస్పీ రివార్డులను ప్రకటించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్‌స్పెక్టర్లు రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావు, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, ఫింగర్‌ప్రింట్ ఇన్‌స్పెక్టర్ వినయ్ కుమార్ మరియు జిల్లా ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



జగ్గారెడ్డి దమ్ముంటే ఇంటి దొంగ పేరు బయటపెట్టు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మీనాక్షికి ద్రోహం చేసింది మీ పార్టీ వాడే హరీష్ రావు నిజాలు చెబితే ఎందుకు ఉలికిపాటు ప్రశ్నలకు సమాధానాలు లేకే డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావ్. పదవికోసం దిగజారి మాట్లాడుతున్నావు కాంగ్రెస్ అవినీతి, అక్రమాలపై సమాధానం ఇవ్వు జగ్గారెడ్డి.- మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలి

నేటి శుభోదయ ,సంగారెడ్డి ప్రతి నిధి:బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తుందని విమర్శించే ముందు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయాలపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పటికీ, ఆమె నామినేషన్ ప్రక్రియను అడ్డుకునేలా సమాచారం ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులేనన్న ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు." కామాలు, ఫుల్‌స్టాప్‌ల వల్లే నామినేషన్ ఆగిపోయిందని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే " అని విమర్శించారు. జాతీయ పార్టీ ఇంచార్జి స్థాయి నాయకురాలి అఫిడవిట్‌లో తప్పులు జరగడం కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు.అలాగే, సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా చెప్పబడుతున్న వ్యక్తే మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచాడనే ఆరోపణలపై కాంగ్రెస్ ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలను దాచిపెట్టేందుకే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.దొంగతనం చేసింది బీజేపీ వాళ్లు , బురద జల్లేది బిఆర్ఎస్ అని అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. మధ్యప్రదేశ్ మంత్రులే ఆధారాలతో సహా మీ తెలంగాణ కాంగ్రెస్ నాయకులే సమాచారం ఇచ్చారని కుండబద్దలు కొడితే దానికి సమాధానం చెప్పే దమ్ము మీకు లేదు." హరీష్ రావు విమర్శలు ఊహాగానాలు కావు... ఆధారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అంశాలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నారు " అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని కోవర్టుల వ్యవహారాన్ని బయటపెట్టినందుకే హరీష్ రావుపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు.మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్ కు ద్రోహం చేసింది ముఖ్యమంత్రి వర్గమే అని తెలిసిన మీరెందుకు మాట్లాడడం లేదు జగ్గారెడ్డి ...? మీ నోరు ఎవరు నొక్కేశారు ...ముఖ్యమంత్రి కోసం రూ.100 కోట్లతో నిర్మిస్తున్న గెస్ట్ హౌస్, యూనిఫామ్ టెండర్లు, ప్రభుత్వ వ్యయాలు, హెలికాప్టర్ అద్దె ఖర్చులు వంటి అంశాలపై హరీష్ రావు లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని కోరారు.సంగారెడ్డిలో ప్రజల చేతిలో ఓటమి పాలైన జగ్గారెడ్డికి, ప్రజల గుండెల్లో ఉంటూ ఆరు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు హరీష్ రావు ని విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి లాగా దొంగ హామీలిచ్చి , అబద్దాలు చెప్పి, ఢిల్లీ వాళ్ల కాళ్లు మొక్కి పదువులు తెచ్చుకుని అలవాటు మిది ...హరీశ్ రావు ఎప్పుడు రైతులు, పేదల పక్షాన పోరాడుతూ ప్రజల మద్యనే ఉండే నాయకుడు. కానీ మీరు మాత్రం పదవికోసం ఢిల్లీ నాయకుల చుట్టూ తిరుగుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాపకం కోసం ఆరాటపడుతున్నారు. ఎవరైనా కోవర్టులు ఉంటే తోడ్కులు తీస్తామని జగ్గారెడ్డి గారు ప్రగల్భాలు పలుకుతున్నారు. మీకు నిజంగా అంత దమ్ముంటే , ముందుగా సీటు రాకుండా అడ్డుకున్న ఆ ముఖ్యమంత్రి అనుచరుడైన కోవర్టు పేరు బయటపెట్టండి.రేవంత్ రెడ్డిని టీడీపీ కోవర్ట్ అని, పార్టీని నాశనం చేయడానికి వచ్చిన బ్లాక్ మెయిలర్ అని గాంధీ భవన్ మెట్ల మీద కూర్చొని తిట్టిన జగ్గారెడ్డి.. ఈరోజు పదవి కాపాడుకోవడం కోసం అదే రేవంత్ రెడ్డికి వంతపాడటం మీ దిగజారుడుతానికి నిదర్శనం.ఫార్మాసిటీ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, రైతులు--పేదలు--యువత సమస్యలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఇలాంటి కుంటి సాకులు చెబుతూ మీడియా ముందు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

త్రివేణి లో బాల కార్మిక వ్యతిరేక అవగాహనా సదస్సు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన బాల కార్మిక వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులలో బాల కార్మిక వ్యతిరేక అవగాహన సదస్సులు తరచుగా మా పాఠశాలలో నిర్వహిస్తూ ఉంటామని ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సురేష్ గౌడ్ బాల కార్మిక వ్యవస్థను అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మన దేశంలో బాల కార్మిక వ్యవస్థ అనేది ఒక కీలకమైన సామాజిక ఆర్థిక సవాలుగా ఇంకా మిగిలి ఉందని బలవంతపు ఆర్థిక కార్యకలాపాల కారణంగా లక్షలాది మంది పిల్లలు తమ బాల్యాన్ని విద్యకు దూరమై సరైన అభివృద్ధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఐదు

నుంచి 14 సంవత్సరాల వయసు గల బాలలు 10 లక్షల కంటే ఎక్కువ మంది బాల కార్మిక వ్యవస్థలో మగ్గిపోతున్నట్లు నివేదికలు ఉన్నాయని అన్నారు. వ్యవసాయ రంగం తయారీ సేవలు గృహ కార్యక్రమాలలో బాలలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లలను బాల కార్మిక వ్యవస్థ నుంచి కాపాడే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూన్ 12వ తారీకు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ను మా పాఠశాలలో జరుపుకుంటామని ఇలాంటి అవగాహన సదస్సు ద్వారా పిల్లల్లో చైతన్యం పెంపొందిస్తామని తెలియజేశారు. మరో అతిథి కృష్ణవేణి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను జిల్లాలో నిర్మూలించడానికి శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులను గుర్తించి, బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని బాలల శ్రమదోపిడిని అరికట్టి బాలలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరో అతిథి శ్రీ లక్ష్మయ్య బాలల సంక్షేమ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టడానికి పేదరికం సామాజిక ప్రతికూలత బలవంతపు వెట్టి చాకిరి తదితర అంశాలు ఎక్కువ ప్రభావితం చేస్తున్నాయని బాల కార్మిక వ్యవస్థను సమర్థవంతంగా అరికట్టాలంటే కఠినమైన చట్టాలు అమలతో పాటు తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం, బలమైన సామాజిక భద్రత పథకాలు అందించడం ద్వారా అంతమొందించ వచ్చని అన్నారు బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి గాని దయల్ 100 కి గాని ఫోన్ చేసి తెలపాలని కోరారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ కో ఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐడీ సంస్థ గత మూడు సంవత్సరాలుగా బాల కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కార్మిక శాఖ పోలీస్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో బాలలను రక్షించడంలో సహాయకారిగా ఉంటుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య సంస్థగా తమ నెట్వర్క్ ద్వారా భారతదేశ వ్యవస్థగా పనిచేస్తూ సమాచారాన్ని పంచుకుంటూ బాలల అక్రమ రవాణా నిరోధంలో తన వంతు పాత్ర పోషిస్తుంది 2023 నుంచి 2026 మార్చి మధ్యకాలంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్వర్క్ ద్వారా 1,45,000 మందికి పైగా పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించింది ఈ కేసులలో చాలావరకు అక్రమ రవాణాకు గురై బాల కార్మిక వ్యవస్థలోకి బలవంతంగా నెట్టబడిన పిల్లలు గా గుర్తించడం జరిగింది. ఇకపై కూడా తమ సంస్థ ద్వారా బాల కార్మిక వ్యవస్థను ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించడానికి కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ డి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ షి టీం కానిస్టేబుల్ శోభారాణి టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర రవీంద్ర భాస్కర్ కరుణాకర్ వెంకటేష్ మాన్సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరిని ఐక్యంగా ఎదుర్కొంటాం

: పాలెపు ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఓటు చోరిని ఐక్యంగా ఎదుర్కొంటాం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావు, తుమ్మల యుగంధర్ ఆదేశాల మేరకు వారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పై నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన బి.ఎల్.ఓ.అవగాహన సదస్సు లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, 44 వ డివిజన్ బూత్ లెవల్ ఏజెంట్లు తోపాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవి

- అందరి సూచనలు సలహాలు పాటిస్తా పనిచేస్తా రంగావాసవి

- పలువురు అభినందనలు హర్షం



వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవి నియమితులయ్యారు.వైరా పట్టణం కు చెందిన రంగా వాసవి ను నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని హైదరాబాద్ లో శుక్రవారంఅందజేశారు. ఈ సందర్భంగా రంగా వాసవి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, వైరా ఆర్యవైశ్య పెద్దలు సూచనలు సలహాలుతో పని చేస్తానని , ఆర్యవైశ్య మహాసభ ద్వారా సేవ చేసేందుకు ఈ అవకాశం కల్పించిన ఆర్యవైశ్య పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యురాలుగా నియమితులైన రంగా వాసవిని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ రాజకీయ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కార్యదర్శలు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, వాసవి డైమండ్ల అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు, నూకలప్రసాదరావు , మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ నాగభూషణం, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, నంబూరు రామారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, కొల్లా రాంబాబు, రంగా సత్యనారాయణ, 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా కార్యదర్శి నూకల అన్నపూర్ణ, రాయపూడి రజిని, సుగ్గల మాధవి, రాయల అన్నపూర్ణ, నంబూరి శ్రీదేవి, రాయల రోజా, మిట్టపల్లి సుధ, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, మిట్టపల్లి మహాలక్ష్మి, కొప్పురావూరి ఝాన్సీ, గజ్జలమణి రంగా, సుశీల, నూకల వాణిశ్రీ, మిట్టపల్లి మంజుల, పెరుమాళ్ళ పద్మావతి, నాగమల్లేశ్వరి, బొగ్గవరపు సునీత, కొదుమూరు భాగ్యలక్ష్మి, మిట్టపల్లి అనురాధ, మిట్టపల్లి అరుణ, మిట్టపల్లి మధులత, మిట్టపల్లి సత్యవాణి, రాయపూడి ఉష తదితరులు హర్షం ప్రకటించారు.

సెర్ప్ మెగ్నరెగ్స్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ వైద్య పరీక్షలు

పాల్గొన్న హెల్త్ క్యాంపును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎమ్ విద్యాచందన.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12, (నేటి శుభోదయ),గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న సెర్ప్ , మెగ్నరెగ్స్ సిబ్బందికి ఎరిక్సన్ ఇన్సూరెన్స్ టి ఏ పి ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎమ్ .విద్యాచందన పరిశీలించి, సెర్ప్ , మెగ్నరెగ్స్ లలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ 40 సంవత్సరాలు పైబడిన వారే కావడం వలన ఇటువంటి హెల్త్ క్యాంపులు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని, దైనందిన పని ఒత్తిడిలో సిబ్బందికి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి సంవత్సరం ఇటువంటి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఈ యొక్క హెల్త్ క్యాంపు నందు 106 మంది సెర్ప్ సిబ్బంది 96 మంది ఈజీఎస్, ఇతర శాఖల సిబ్బంది మొత్తం 202 మందికి ఈ క్రింది వైద్య పరీక్షలు నిర్వహించారు.1) బిపి,2) షుగర్, 3) క్యాల్షియం టెస్ట్, 4) కొలెస్ట్రాల్ టెస్ట్, 5) లిపిడ్ ప్రొఫైల్7) 2 డీ ఎకో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించారు.6) ఈసీజీ ,ఈ హెల్త్ క్యాంపులను యశోద హాస్పిటల్, మలక్ పేట్, హైదరాబాద్ పాత్ క్రైండ్ (పాథకైండ్ లాబోరేటరీస్ హైదరబాద్ శరత్ మాక్స్ విజన్ వరంగల్ వారి సహకారంతో ఎరిక్సన్ ఇన్సూరెన్స్ టీపీఏ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపు నందు మొత్తం 202 మంది ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకోవడమైనది.

కూలిపోవడానికి సిద్ధమైన పాఠశాల భవనం..

విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన

వికారాబాద్ జూన్ 12నేటి శుభోదయ:భవిష్యత్ భారత పౌరులను జ్ఞానం, విద్యతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు చదువు ప్రధాన ఆధారం. కానీ నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల దుస్థితి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారుతోంది. పేదరిక నిర్మూలన, విద్యాభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇస్తున్నప్పటికీ, వాటి అమలు స్థాయిలో స్పష్టమైన ఫలితాలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇంకా శోచనీయంగానే ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని ప్రతి వేదికపై చెప్పే నాయకులు, అధికారుల మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ప్రతిరోజూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ భవనంలోనే విద్యాభ్యాసం కొనసాగించడం ప్రమాదకరంగా మారింది.మండల కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, మారుమూల గ్రామాల్లోని పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పాత భవనాలను వెంటనే తొలగించి, విద్యార్థుల భద్రత దృష్ట్యా కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

యాభై ఏండ్ల క్రితం విద్యాదానం చేసిన వీధి బడులు

(నాటి వీధి బడులపై సంతోష్ కుమార్ తివారి, విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ , ఇల్లందు అందిస్తున్న ప్రత్యేక కథనం)ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: విద్యారంగంలో నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు, ఏసీ క్లాస్‌రూములు, డిజిటల్ బోర్డులు, స్కూల్ బస్సులు వ్యవస్థను శాసిస్తున్నాయి. కానీ సరిగ్గా ఒక యాభై ఏండ్ల క్రితం (1970ల కాలంలో) పరిస్థితి ఇలా లేదు. అప్పట్లో ప్రభుత్వ పాఠశాలలు తక్కువ, ప్రైవేటు స్కూళ్లు అరుదు. ఆ రోజుల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి పిల్లలకు అక్షరాల వెలుగులు పంచిన సరస్వతీ నిలయాలు"వీధి బడులు".ఆధునిక సౌకర్యాలు లేకపోయినా, కేవలం సంస్కారం, క్రమశిక్షణ, కనీస జ్ఞానాన్ని అందించి ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆనాటి వీధి బడుల ప్రత్యేక కథనం ఇది.??ఆనాటి వీధి బడులకు ప్రత్యేకమైన భవనాలు ఉండేవి కావు. ఊరిలోని ఒక పెద్ద చెట్టు కిందో, గుడి మంటపంలోనో, లేదా పంతులు ఇంటి ముందరి అరుగు పైనో ఈ బడులు నడిచేవి.బల్లలు, కుర్చీలు ఉండేవి కావు. పిల్లలు ఇంటి నుంచే ఒక గోనె సంచీ (తాటి చాప లేదా జూట్ బ్యాగ్) తెచ్చుకుని నేలపై పరచుకుని కూర్చునేవారు.నేటి కాలంలా వేలకు వేలు ఫీజులు ఉండేవి కావు. నెలకు అణా, బేడ, లేదా రూపాయి ఇచ్చేవారు. డబ్బులు లేని పేదవారు పంతులు కి నెలకు సరిపడా బియ్యం, కూరగాయలు, లేదా పశువుల గడ్డి మోపులు గురుదక్షిణగా ఇచ్చేవారు. దసరా సెలవుల్లో పంతులు తో పాటు పిల్లలు "అయ్య వారికి చాలు ఐదు వరహాలు, పిల్లవాళ్లకు చాలు పప్పు బెల్లాలు " అని వీధుల్లో తిరుగుతూ చందాలు వసూలు చేసేవారు.వీధి బడుల్లో చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాలేదు. జీవితానికి పనికొచ్చే ప్రాథమిక విద్యను ఎంతో అద్భుతంగా నేర్పించేవారు. మొదటి రోజుల్లో పలక, బలపం కూడా ఉండేవి కావు. నేలపై ఇసుక పోసి పంతులు విద్యార్థి చేయి పట్టి ఇసుకలో అక్షరాలు దిద్దించేవారు. దీనివల్ల అక్షరాల అచ్చు స్పష్టంగా మనసులో ముద్రపడిపోయేది. ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలందరినీ వరుసగా నిలబెట్టి పెద్ద గొంతుతో ఎక్కాలు (గుణకార పట్టికలు), గుణింతాలు, పద్యాలు వల్లె వేయించేవారు. ఆ శబ్దాలు ఊరంతా వినిపించేవి. చదువుతో పాటు వేమన పద్యాలు, సుమతీ శతకాలు, పెద్దబాలశిక్ష లోని నీతి కథలను బోధించేవారు. పెద్దలను గౌరవించడం, నిజాయితీగా ఉండటం వంటి సంస్కారాన్ని నూరిపోసేవారు.ఆనాటి వీధి బడి పంతులు అంటే ఊరిలో అమితమైన గౌరవం. పంతులు వీధిలో వస్తుంటే పిల్లలు భయంతో దాక్కునేవారు."దెబ్బకు దయ్యం వదులుతుంది" అన్న చందంగా, చదువు రాని పక్షంలో పంతులు బెత్తం దెబ్బలు రుచి చూడాల్సిందే.కానీ ఆ దెబ్బల్లో కోపం కంటే విద్యార్థి బాగుపడాలనే తపనే ఎక్కువగా ఉండేది. తల్లిదండ్రులు కూడా "మా వాడిని బాగా చదివించండి, అవసరమైతే నాలుగు దెబ్బలు వేయండి" అని పంతులు కి పూర్తి స్వేచ్ఛనిచ్చేవారు.యాభై ఏండ్ల క్రితం నడిచిన ఈ వీధి బడులు కేవలం అక్షరాలు నేర్పలేదు, ఒక తరాన్ని తయారుచేశాయి. కులమతాల పట్టింపులు ఉన్న ఆ కాలంలో కూడా చాలా చోట్ల వీధి బడులు పేద పిల్లలకు చదువును దగ్గర చేశాయి.ఇక్కడి నుంచి చదువుకుని వెళ్లిన వారే తర్వాతి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరి, ఉన్నత చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ఐఏఎస్ అధికారులుగా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణం లో నాడు వేల మందికి విద్యాదానం చేసిన 'ఇడ్లీ పంతులు' సార్ ను స్మరించుకోవటం అత్యవసరం. నేడు పట్టణంలో అనేక రంగాల్లో ఎంతో ఉన్నత స్థానాల్లో వున్న ఉద్యోగులు, వ్యాపారవర్గాలవారు, విదేశాల్లో స్థిరపడ్డవారు ఈ పంతులు వద్ద చదువుకున్న వారే, నేటికీ వారిని ఆదర్శ పంతులుగా తమ గుండెల్లో దాచుకున్న వారే. ?నేడు కార్పొరేట్ స్కూళ్లలో ఏసీ గదులున్నా, వేల రూపాయల ఫీజులు కడుతున్నా, ఆనాటి వీధి బడుల్లో ఉన్నంత ప్రశాంతత, ఒత్తిడి లేని చదువు, గురుశిష్యుల బంధం నేటి విద్యావ్యవస్థలో కరువయ్యాయనేది చేదు నిజం. కేవలం ఒక అరుగు, ఒక బెత్తం, ఒక పాత పెద్దబాలశిక్ష పుస్తకంతో వేలాదిమంది జీవితాల్లో జ్ఞాన దీపాలు వెలిగించిన ఆనాటి "వీధి బడులు" తెలుగు విద్యా చరిత్రలో ఎప్పటికీ మరువలేని సువర్ణ అధ్యాయం అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి- ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత- ప్రతి పేద కుటుంబ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని రాంలీలా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద 76 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం ద్వారా వారి సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వినయందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఘటనపై ఆగ్రహం.. బాధిత బాలికకు న్యాయం చేయాలి

డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

వికారాబాద్ జూన్ 12నేటి శుభోదయ:ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన అత్యంత దారుణమైందని, సమాజాన్ని కలచివేసే ఘటనగా రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు నిమ్స్ ఆసుపత్రిలో రాష్ట్ర మెడికల్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ రష్మీ కండ్లికర్, డాక్టర్ సుమన్‌లతో కలిసి బాధిత బాలికను, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఖమ్మం జిల్లా తల్లాంపాడు గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలిక వేసవి సెలవుల సందర్భంగా తన తాతయ్య, అమ్మమ్మల ఇంటికి వెళ్లిన సమయంలో ఈ దారుణం చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. అదే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వ్యక్తి బాలికపై లైంగిక దాడికి పాల్పడి, విషయం బయటపడుతుందనే భయంతో భవనం పై అంతస్తు నుంచి కిందకు తోసివేశాడనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.ఈ ఘటనలో బాలిక తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోందని, శరీరంలోని పలు అవయవాలకు మరియు రెండు కాళ్లకు తీవ్రమైన గాయాలు అయినట్లు సమాచారం అందిందన్నారు. ఇంతటి దారుణం జరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు తక్షణ స్పందన చూపకపోవడం బాధాకరమని విమర్శించారు.ననిందితుడిపై చట్టపరంగా కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, అత్యంత కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు, పౌర సమాజ సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బాధిత బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలని, చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. అలాగే కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో నిమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి బాలికకు మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి కోరారు.

యువతరానికి సరైన మార్గదర్శకులు వృద్ధులు

- మానవ జీవితంలో వృద్ధాప్యం సహజం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మానవ జీవితంలో వృద్ధాప్యం సహజమైనదని, ఆధునిక సమాజంలో యువతరానికి సరైన మార్గదర్శకులుగా నిలిచేది వృద్ధులేనని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణఏర్పాటు పేర్కొన్నారు. ఇల్లందులోని విజ్ఞాన్ స్కూల్ లో 'మానవ జీవితంలో వృద్ధాప్యం ' అను అంశం పై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఒక నిరంతర ప్రయాణమని, బాల్య.. కౌమార.. యవ్వన దశలు దాటాక వృద్ధాప్యం సహజంగా వస్తుందని అన్నారు.జీవితంలో ఎన్నో ఏళ్ల అనుభవం వృద్ధులను జ్ఞాన భాండాగారంగా మారుస్తుందని, ఎన్నో విషయాలలో గెలుపోటములు చూసిన వృద్ధుల అనుభవాలనుంచి యువత ఎంతో నేర్చుకోవచ్చునని అన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా వృద్ధులు తమ సమయాన్ని ప్రశాంతంగా గడపాలని, చిన్నారులకు నైతిక విలువలు నేర్పే అద్భుతమైన అవకాశం వార్ధక్యం లోనే దక్కుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మికచింతన తో సామాజిక సేవచేసి మనఃశాంతిని పొందటం వృద్ధాప్యం లోనే వీలుంటుందని స్పష్టం చేశారు. ఆర్థిక వనరులు లేని వృద్ధులు ప్రతీ చిన్నదానికి ఇతరులపై ఆధారపడవలసి వస్తుందని, ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సమాజం లో సీనియర్ సిటిజెన్స్ పట్ల తోటి వ్యక్తులు గౌరవభావాన్ని కల్గి అవసరమైనపుడు వారికి అండగా నిలవాలని ఆయన కోరారు.వృద్ధుల అనుభవాలనుంచి యువత పాఠాలు నేర్చుకొని నవసమాజాన్ని నిర్మించాలని సూర్యనారాయణ ఆకాంక్షించారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి నర్సయ్య " ముడుతలు పడిన ఆ ముఖం వెనుక ముసురుకున్న జ్ఞాపకాలు ఎన్నో రంగుమారిన శిరోజాల వెనుక జీవితాన్ని గెల్చిన విజయాలెన్నో యవ్వనం ఒక రంగుల కల వృద్ధాప్యం ఒక పండిన నిజం బహుదూరపు బాటసారులకు నీడనిచ్చే కల్పవృక్షం.. " అనే అందమైన కవితతో ఈ సమావేశాన్ని ముగించారు.

సమాజం లో మనిషిని నడిపించే ఇంధనం ధనం

- విజ్ఞాన్ లో ధనం యొక్క ప్రాధాన్యత పై సెమినార్

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మానవజీవితంలో ధనం అత్యంత ఆవశ్యకమని, సమాజంలో మనిషిని నడిపించే ఇంధనం ధనం అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని విజ్ఞాన్ విద్యాసంస్థలో బుధవారం 'మానవ జీవితంలో ధనం యొక్క ప్రాధాన్యత ' అను అంశం పై నిర్వహించిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ఆధునిక సమాజం లో మనుషుల అవసరాలు మరియు జీవనశైలి మారాయని, వాటితో పాటు ధనం యొక్క ప్రాధాన్యత విపరీతంగా పెరిగిందని అన్నారు. ' ధన మూలం ఇదం జగత్ ' అనగా ఈ ప్రపంచానికి ధనమే మూలం అనే సామెత నేటి కాలానికి అక్షరాలా సరిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మానవ పరిణామక్రమంలో ధనం ఒక అద్భుతమైన ఆవిష్కరణ అని పేర్కొంటూ ఆధునిక యుగంలో ఇది కేవలం వస్తుసేవలను కొనుగోలు చేసే మారకం మాత్రమే కాక అది ఒక వ్యక్తి యొక్క సామాజిక హోదాను, భద్రతను, జీవన ప్రమాణాల నిర్ణాయకశక్తిగాను మారిందని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత అందించే సౌకర్యాలను అనుభవించాలంటే ధనం ఉండాలని తద్వారా వ్యక్తికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన వివరించారు. వృద్ధాప్యం లో డబ్బు రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని, జీవన గమనాన్ని సాఫీగా, గౌరవంగా కొనసాగించేందుకు ధనం ఒక ఇంధనం వంటిదని, నిజాయితీతో, మానవీయ విలువలతో సంపాదించిన ధనం మూలంగా వ్యక్తి జీవితం పరిపూర్ణం అవుతుందని సూర్యనారాయణ పేర్కొన్నారు.

ఏఐ, స్కిల్ డెవలప్‌మెంట్‌తో ప్రపంచ స్థాయి విద్య,

అందుబాటు ఫీజులతో నాణ్యమైన విద్యే లక్ష్యం: ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట, జూన్ 12:పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ పాఠశాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ తనను విశ్వసించి ఆశీర్వదించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రజల పిల్లలకు ఉత్తమ విద్య అందించాలనే సంకల్పంతో పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్య అనేది ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అత్యల్ప ఫీజులతోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు.విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు సీఎంఆర్ విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని మల్లారెడ్డి తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), స్కిల్ డెవలప్‌మెంట్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యలో భాగం చేసి గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ ప్రమాణాల విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా దేశానికి, సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సీఎంఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని, భారతదేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో పెంచే విధంగా వారు రాణిస్తున్నారని తెలిపారు. విద్యా రంగంలో తమ సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలపై దేశ ప్రధాని నరేంద్ర మోదీకి డిజిటల్ పవర్ ప్రెజెంటేషన్ కూడా అందించామని వెల్లడించారు. భారతదేశంలోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలను నెలకొల్పే దిశగా తమ ప్రయాణం కొనసాగుతోందని అన్నారు.కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిర

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) లో భాగంగా నగరంలో కొనసాగుతున్న ఇంటింటి ధృవీకరణ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో బిఎల్ఓ లు, ఏఈఆర్ఓ లు, సూపర్వైజర్లతో మాట్లాడి జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఓటర్ల వివరాల సేకరణ, నమోదు చేసిన సమాచార ధృవీకరణ, మ్యాపింగ్ లోపాల సవరణ ప్రక్రియలను పరిశీలించారు.డ్రాఫ్ట్ అనామలీస్ జాబితాలో గుర్తించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఒకే కుటుంబానికి సంబంధించిన వివరాలు, నివాస మార్పులు, ఓటర్ల నమోదు సంబంధిత వ్యత్యాసాలను పూర్తిగా పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.ఇప్పటివరకు గుర్తించిన అన్ని లోపాలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని, ఏ అంశంపైనైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ "ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో ముఖ్యమైనది. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు సరైన వివరాలతో జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలి అన్నారు.

నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుశాసన విజయోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుశాసన విజయోత్సవాల సందర్భంగా, ఆయన దేశానికి మరింత కాలం ఆరోగ్యంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఖమ్మం జిల్లా ఎండోమెంట్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ బజార్‌లోని శ్రీ సాయిబాబా దేవాలయంలో ఖమ్మం జిల్లా ఎండోమెంట్ విభాగం కన్వీనర్ మారుతి ప్రసాద్, కో-కన్వీనర్ శ్రీలక్ష్మి రెడ్డి, జాయింట్ కన్వీనర్లు సంతోష్, విష్ణు, నాగేంద్రరావు తదితరుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండి దేశాభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణతో పాటు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ చేశారు. మహిళలకు వస్త్రాలను అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సామాజిక సేవ, ఆధ్యాత్మిక చైతన్యం, దేశ నాయకత్వం పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.

మంత్రి గారు నావైపు జర చూడండి....

- మంత్రి పొంగులేటి పాలేరు నియోజకవర్గంలో శంకుస్థాపన శిలాఫలకాలకు పరిమితమైన అభివృద్ధి

ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండలం కేంద్రంలోని పరిధిలో అభివృద్ధి నోచుకోని పశువుల వైద్యశాలను చూస్తే ముచ్చట వేస్తోంది. మూగ జీవాలకు ప్రాణంగా ఉండాల్సిన ఆసుపత్రి మాత్రం అభివృద్ధి కి నోచుకోని పరిస్థితి నెలకొంది. నేలకొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ పశువుల వైద్యశాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి ప్రచారానికే పరిమితం కావడం బాధాకరం అని చెప్పక తప్పదు. 2025 సంవత్సరం, ఆగస్టు 14 న(ఎస్ డిఎఫ్) నిధులు అంచనా విలువ రూ 25.00 లక్షలను వెచ్చించి శంఖుస్థాపకులు చేసి ఇప్పటికే 8 నెలలు గడిచినా, ఇప్పటివరకు ప్రాంతీయ పశు సంవర్ధక వైద్యశాల నేలకొండపల్లి పిల్లర్స్ కూడా వెయ్యలేదు. దీనితో గ్రామ ప్రజలు, పశువుల కాపరులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. నేలకొండపల్లి గ్రామపంచాయతీ పక్కన పశు వైద్యశాల వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, నేలకొండపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



సీత్ల పండుగ సందర్భంగా బోర్ నిర్మాణానికి శ్రీకారం

వైరా, నేటి శుభోదయ ::: సీత్ల పండుగను పురస్కరించుకుని 14వ వార్డులో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో బోర్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సీత్ల పండుగ సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, 14వ వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు, వెంకట్ , ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై అవగాహన సదస్సు శిక్షణ శిబిరం విజయవంతం

: నాగండ్ల దీపక్ చౌదరి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహన సదస్సు శిక్షణ శిబిరం ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీ సి సి తరపున ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ శిబిర ఉపన్యాసకులు బండి సుధాకర్ మాట్లాడుతూ ఫారం 6,6/ఏ ద్వారా కొత్త ఓటర్లు నమోదు ఫారం 7 ద్వారా అభ్యంతరాలు చిరునామా మార్పుల కొరకు ఫారం 8 అదే విధంగా ప్రస్తుత ఓటర్ల ధ్రువీకరణ కొరకు ఎన్యుమరేషన్ ఫారం లను ఉపయోగిస్తూ ఓట్లను కాపాడాల్సిన బాధ్యత బిఎల్ఏ పైన ఆధారపడి ఉంటుంది, ఇంకా సమగ్రమైన వివరాల కొరకు మీకు ఒక బిక్కులెట్టును అందజేస్తున్నాం. ఆ బుక్లెట్ ఆధారంగా ప్రత్యేక సమగ్ర సవరణ పై అధ్యయనం చేసి స్థిరమైన ఓటర్ల ఓటును కాపాడాల్సిన బాధ్యత మీరంతా తీసుకోవాల్సిందిగా కోరుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం ను రెండు కళ్ళుగా భావించి హైదరాబాద్ కు దీటుగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త పార్టీని ప్రభుత్వాన్ని ప్రజల్లోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక దేశం కానీ రాష్ట్రం కానీ అభివృద్ధి చెందాలన్నా సంక్షేమం వైపు అడుగులు వేయాలన్న ఆ దేశ పాలకుల పైన ఆధారపడి ఉంటుంది. మరి అటువంటి పాలకులను ఎన్నుకునే హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇవ్వటం జరిగింది. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఓటరు ఆ ఓటుని కాపాడుకునే బాధ్యత దానిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకునే బాధ్యత కూడా ఓటర్ దే, కాబట్టి మనకు ఆధార్ కార్డు ఎంత ముఖ్యమైనదో అంతకంటే ఎక్కువ విలువైనది ఓటు కార్డు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కారణంగా ఎవరు ఓటు ఉంటుందో ఎవరి ఓటు పోతుందో అర్థం కాని పరిస్థితుల్లో ఓటర్లు ఉన్నారు. కాబట్టి ఒక ఓటరు ఓటు నిర్దేశించేది ప్రభుత్వ పరంగా బిఎల్ఓ లు పార్టీలపరంగా బి ఎల్ ఏ లు కాబట్టి పార్టీ నియమించిన బిఎల్ఏలు తమ పరిధిలో ఉన్న బూతులలో ఎన్ని ఓట్లు ఉన్నాయి సమగ్ర సవరణలో ఎవరు ఓటయినా అకారణంగా తొలగిస్తే తిరిగి దాన్ని ఏ విధంగా ఓటర్ లిస్టులో చేర్చాలి దానికి అనుసరించాల్సిన పద్ధతులు ఏంటి అని సవివరంగా బీఎల్ఏ లకు అవగాహన ఉండాలి. అలా ఉన్నప్పుడే ప్రతి ఓటుని కూడా కాపాడుకునే బాధ్యత బిఎల్ఏ పైనే ఉంటుంది. ఏదైనా ఓటు మీద ఎంక్వయిరీ కి వచ్చినట్లయితే అట్టి ఓటు లో ఏమి తేడాలు ఉన్నాయో గమనించి వాటిని సరిచేసి వాటికి కావలసిన పత్రాలను బిఎల్ఓ లకు అందజేసి ఆ ఓటును కాపాడాల్సిన బాధ్యత ప్రతి బిఎల్ఏ పైన ఉంటుంది . ఒక ఓటు ఫలానా బూతులో ఎప్పటినుండి ఉంటుంది గతంలో మీరు ఎక్కడ ఓటు వేశారు మీ పిల్లలు మీ తల్లిదండ్రులు ఓటు గతంలో ఎక్కడ ఉన్నది అనేది సమగ్రమైన వివరాలతో బిఎల్ఓ లకు అందించి ఓట్లు కాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బిఎల్ఏ పైన ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్య నారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఏఎంసీ చైర్మన్ ఎరగర్ల హనుమంత రావు తదితరులు మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదని ఆ ఓటు సజీవంగా ఉండేటట్టు కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఎక్కడైనా ఏదైనా లోపాలు జరిగి ఓటుకి ఇబ్బంది కలిగిన ఎడల వాటిని సరి చేయాల్సిన బాధ్యత బి ఎల్ ఈ ల పైనే ఉంటుందని పార్టీ పరంగా నియమింపబడిన బిఎల్ఎలు తమ కర్తవ్యాలని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పౌరుడి ఓటుని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు దేవ్ సింగ్, మాజీ కార్పొరేటర్లు, వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ పాషా, ఎర్రం బాలగంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, కోసూరు ప్రసాద్, పాలకుర్తి నాగేశ్వరరావు, జమ్మిశెట్టి శ్రీనివాసరావు, కోనేటి నారాయణ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు

రూ.30 లక్షల విలువైన నకిలీ ప్యాకెట్లు, 2 టన్నుల నాసిరకం విత్తనాల స్వాధీనం ముగ్గురు అరెస్టు.. రైతులను మోసం చేసే యత్నాన్ని భగ్నం చేసిన మల్కాజిగిరి పోలీసులు

నేటి శుభోదయ :నేరెడ్ మెట్,మల్కాజిగిరి, కమిషనరేట్ , జూన్ 12: రైతులను మోసం చేసి అక్రమంగా లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో నకిలీ పత్తి విత్తనాల వ్యాపారానికి పాల్పడుతున్న ముఠాను మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు ఛేదించారు. ప్రముఖ విత్తనాల కంపెనీ పేరుతో నకిలీ ప్యాకెట్లు ముద్రించి, నాసిరకం విత్తనాలను అసలైనవిగా విక్రయించేందుకు సిద్ధమైన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.30 లక్షల విలువైన 12,800 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు, సుమారు 2 వేల కిలోల అనుమానాస్పద విత్తనాలు, ఒక మారుతి ఈకో వాహనం, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నేరేడ్మెట్ కమిషనరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కమిషనర్ బి.సుమతి తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌కు చెందిన నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ సోలంకే యశ్వంత్‌రావు ఫిర్యాదు మేరకు త్రిముల్‌ఘిర్రీ పోలీసులు కేసు నమోదు చేశారు. నర్మదా సాగర్ సంస్థకు చెందిన పత్తి విత్తనాల ప్యాకెట్లను పోలి ఉండే నకిలీ ప్యాకెట్లను ముద్రించి, వాటిలో నాసిరకం విత్తనాలను నింపి మార్కెట్లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందింది.ఈ నేపథ్యంలో ఎస్‌వోటీ మల్కాజిగిరి టీమ్-2, త్రిముల్‌ఘిర్రీ పోలీసులతో కలిసి బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ యార్డు వద్ద తనిఖీలు నిర్వహించారు. టీజీ-07-9378 నంబర్ గల మారుతి ఈకో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 12,800 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు లభించాయి. వాహనంలో ఉన్న యెరువ బాలశోరెడ్డి అలియాస్ శివారెడ్డి, కపర్తి బెంజిమెన్, దొంగ శ్రీనులను అదుపులోకి తీసుకొని విచారించారు.విచారణలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు రైతు సంపద సీడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యెరువ బాలశోరెడ్డి తన సహచరులతో కలిసి ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడినట్లు వెల్లడైంది. నర్మదా సాగర్ కంపెనీ పేరును పోలి ఉండే ప్యాకెట్ల డిజైన్‌ను దొంగ శ్రీను రూపొందించగా, వాటిని మేడ్చల్ జిల్లా బహదూర్‌పల్లి ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ప్రింటింగ్ సంస్థలో ముద్రించినట్లు తేలింది. రైతుల వద్ద నుంచి సేకరించిన నాసిరకం విత్తనాలను బండ్లగూడలోని కార్యాలయంలో నిల్వ చేసి, వాటిని నకిలీ ప్యాకెట్లలో నింపి విక్రయించేందుకు సిద్ధమయ్యారని పోలీసులు గుర్తించారు. నిందితుల సమాచారంతో బండ్లగూడలోని కార్యాలయంపై దాడి చేసి సుమారు 2 వేల కిలోల అనుమానాస్పద పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

రైతుల భవిష్యత్తుతో చెలగాటం

ఈ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ, నకిలీ విత్తనాల విక్రయం రైతుల జీవితాలతో చెలగాటమాడటమేనన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాల కోసం భారీ మొత్తాలు వెచ్చిస్తారని, అలాంటి సమయంలో నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, దిగుబడి దెబ్బతినడం, పంటలు పూర్తిగా నష్టపోవడం వంటి పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ప్రభుత్వ అనుమతులు, ధృవీకరణలు కలిగిన సంస్థల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాల తయారీ, విక్రయాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిందితుడు యెరువ బాలశోరెడ్డిపై గతంలో కూడా విత్తనాల మోసాలకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ కేసును డీసీపీలు, ఎస్‌వోటీ అధికారులు, త్రిముల్‌ఘిర్రీ పోలీసుల పర్యవేక్షణలో ఛేదించిన బృందాన్ని కమిషనర్ అభినందించారు.

షాద్ నగర్ నియోజకవర్గంలో "గుడిసెలు" కనిపించవద్దు

అవసరమైతే నేనే వస్తా - ఇందిరమ్మ ఇల్లు ఇస్తా ఇందిరమ్మ ఇల్లు ప్రతి అర్హుడికి అందాలి.. వివిధ దశల్లో 5,500 ఇందిరమ్మ ఇండ్లు.. నియోజకవర్గంలో 750 మంది లబ్ధిదారులు ఇంకా ఈ ఇంటి పనులు మొదలు పెట్టలేదు నిర్లక్ష్యం చేస్తే అధికారులు నోటీసులు ఇస్తారు హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 12:నిరుపేదలను ఇంటి యజమానులుగా మార్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని, షాద్ నగర్ నియోజకవర్గంలో గుడిసెలు కనిపించోద్దని ఎక్కడ చూసినా ఇందిరమ్మైన్లు పేద ప్రజల వద్ద ఉండేలా చేయాలన్నదే తన సంకల్పమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర" సూచించారు. హౌసింగ్ అధికారులతో ఆయన స్వగృహంలో శుక్రవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గృహ నిర్మాణాల శాఖ డిప్యూటీ ఈఈ సురేష్, కొందుర్గు ఏఈ అన్వేష్, జిల్లేడు చౌదరి కూడా ఏఈఈ శివతేజ, కొత్తూరు నందిగామ మండలాల ఏఈ మౌనిక, ఫరూక్ నగర్ ఏఈ సాయినాథ్, షాద్ నగర్ టౌన్ కిషన్, కేశంపేట శంకర్ తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గంలో తొలివిడతగా 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, అందులో 2200 ఇండ్లు పూర్తయ్యాయని వెల్లడించారు. మరో 750 ఇండ్లు వివిధ దశలో ఉన్నాయని, మరో 750 మొదలు పెట్టాల్సి ఉందని తెలిపారు. కాగా నియోజకవర్గానికి మరో రెండు ప్రభుత్వం ద్వారా మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. వీటిని కూడా పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఇల్లు పొందిన వారు, తండ్రి పేరు మీద ఇల్లు ఉండి ఫోటోలు దిగిన కొడుకులు, టాక్సీ లాంటి వాహనాలు ఉన్నవాళ్లు అర్హులు అయినప్పటికీ ఇండ్లు మంజూరు కావడం ఆగిపోయిందని, కేంద్ర ప్రభుత్వ నిబంధనలే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. అయితే త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి అర్హులకు ఇండ్లు అందించే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం అందుతున్న డబ్బులు సక్రమంగా అందుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం మాత్రం తన వంతుగా ఇచ్చే సొమ్ము అందించడంలో జాప్యం చేస్తుందని, ఇది లబ్ధిదారులకు ఇబ్బందిగా మారుతుందని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్మించే ఇంటికి రూ. 70,000, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇంటికి లక్షన్నర రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ చెల్లించాల్సి ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల అధికారులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

ఇల్లు కట్టని వారికి నోటీసులు

ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన ఇళ్ల విషయంలో గడువు గడిచిపోతున్న ఇంకా పనులు మొదలుపెట్టని వారికి గృహ నిర్మాణ శాఖ అధికారులు నోటీసులు ఇస్తారని దానికి సంజయ్ శివ్వాల్సిన అవసరం ఉంటుందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఒకవేళ ఇల్లు కట్టుకోవడానికి ఏదైనా ఆటంకాలు ఇబ్బందులు ఇతర విషయాలు ఉంటే వారు ఈ నోటీసు తీసుకున్నాక వాటిని ప్రారంభించక పోతే అదే గ్రామంలో మరో లబ్ధిదారుడికి ఇంటిని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలను మొదలు పెట్టకపోతే నిధులు వృధా అయిపోతాయని కచ్చితంగా మంజూరు చేసుకున్నవారు ఇండ్లు కట్టె ప్రయత్నం చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 750 ఇండ్లు ఇంకా పనులు మొదలు పెట్టలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అన్ని పథకాలు అందుబాటులోకి..

ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అన్ని పథకాలను ప్రజల ముందుకు తెస్తుందని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ లాంటివి ఇప్పటికే అమలులోకి వచ్చాయని, రేషన్ కార్డులు కూడా ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పెన్షన్ల కోసం కూడా దరఖాస్తులు గ్రామసభల ద్వారా స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులందరికీ అందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం కల్పించాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ కూడా ఒక్క గుడిసె కూడా కనిపించకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు గ్రామీణ ప్రాంతాలలో తిరిగి నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఈఈ సురేష్, కొందుర్గు ఏఈ అన్వేష్, జిల్లేడు చౌదరి కూడా ఏఈఈ శివతేజ, కొత్తూరు నందిగామ మండలాల ఏఈ మౌనిక, ఫరూక్ నగర్ ఏఈ సాయినాథ్, షాద్ నగర్ టౌన్ కిషన్, కేశంపేట శంకర్, మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, సర్పంచ్ చందు నాయక్, కేకే కృష్ణ, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

రైతులకు సంకెళ్లు వేసిన దొరలు, మొసలికన్నీరు కారుస్తున్నారు

- రైతుల కష్టం తెలియని వాళ్లకు, ప్రభుత్వం ను విమర్శించే హక్కు లేదు

- రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతుల సమస్యల పై ప్రశ్నిస్తే, సంకేళ్లు వేసిన దొరలు, నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మండలం లోని భైరవునిపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల కష్టం తెలియని వాళ్లు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వారు రైతులకు సంకేళ్లు వేస్తే.. ఇందిరమ్మ ప్రభుత్వం రైతును రాజు ను చేస్తుందన్నారు. వారికి మద్దతు ధర తో పాటు బోనస్ కూడ చెల్లించిన రైతు ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనటం వెనకా ముందైతే కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నానా మాటలు మాట్లాడరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ గింజను కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్ లోనే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజా దర్భార్ లో 11 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కు దరఖాస్తులు అందాయన్నారు. రాష్ట్రంలో మొదటి విడత లో 4.50 లక్షలు ఇచ్చామన్నారు. రెండో విడత 2.50 లక్షల ఇళ్ల ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోఉచిత విద్యుత్, బస్సు, సన్న బియ్యం ను పేదలకు అందిస్తుందన్నారు. అంతకు ముందు నూతనంగా నిర్మించిన కాటమయ్య దేవాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ పోలంపల్లి నాగేశ్వరరావు దంపతులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, పసుపులేటి శ్రీలత, గుండపనేని లక్ష్మణరావు, బోయిన వేణు, మరికంటి ఉమారాణి, గుండు సైదులు, రమేష్, గోళ్ల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, యం.వెంకన్న, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్, సీపీఐ నాయకులు మల్లేబోయిన ఉపేందర్, బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో దేశం అధోగతి పాలవుతోంది

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని అన్ని రంగాల్లో సంక్షోభంలోకి నెడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు-కార్మికుల సమస్యలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని వారు అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుండగా, పేద మరియు మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దేశ ప్రయోజనాలను పక్కనబెట్టి విదేశీ ఒత్తిడులకు తలొగ్గే విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను అణచివేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఒకపక్క దేశాన్ని అధోగత పాలు చేస్తూ 12 సంవత్సరాల పాలన పూర్తయిందని పేరుతో గొప్పలు చెప్పుకోవడం ప్రధానమంత్రి స్థాయికి తగదని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, రాజకీయ కక్షసాధింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పి సోమయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాస్ రావు, మడుపల్లి గోపాల్ రావు, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పురుగుల మందుల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఈరోజు అనగా తేదీ 12.6.2026 నాడు మండలంలోని విత్తనాలు ఎరువులు పురుగు మందుల షాపులను సహాయ వ్యవసాయ సంచాలకురాలు వెంకట లక్ష్మి మరియు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎవరైనా డీలర్లు అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అనే తెలియజేయడం జరిగింది. వివిధ షాపులను సందర్శించి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. గోదాములను కూడా తనిఖీ చేయడం జరిగింది. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రమేశ్ మాట్లాడుతూ షాపులను సందర్శించినప్పుడు స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ఎరువుల నిల్వల పట్టికను కూడా ప్రదర్శించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియజేయడమైనది.

ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని కూడా ఈ సందర్భంగా తెలియజేయడమైనది. రైతులందరూ తప్పనిసరిగా తాము కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాల సంబంధించిన రసీదును తప్పనిసరిగా తీసుకొని పంట కాలం పూర్తయి వరకి జాగ్రత్తగా ఉంచుకోగలరు అనే తెలియజేయడమైంది. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు అమ్మినచో ఎరువుల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడును

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన నర్సింహులపేట ఎంపీడీవో, ఎంపీఓ

- రూ. 45 వేలు తీసుకుంటుండగా

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

ఖమ్మం, మహబూబా బాద్, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి తిమింగలాలు ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) వలకు చిక్కాయి. ఒక వెంచర్ అనుమతి కోసం లంచం డిమాండ్ చేసి, ఆ డబ్బులు తీసుకుంటుండగా ఎంపీడీవో, ఎంపీఓతో పాటు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఎంపీడీవో కుమారుడిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

- అసలేం జరిగిందంటే..

నమ్మదగిన సమాచారం ప్రకారం.. నర్సింహులపేట మండల పరిధిలోని పడమటిగూడెం గ్రామంలో ఓ వెంచర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల కోసం బాధితుడు నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే, ఆ వెంచర్ అనుమతి మంజూరు చేయడానికి ఎంపీడీవో రాధిక, మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) కిన్నెరా యాకయ్యలు సదరు బాధితుడిని లంచం డిమాండ్ చేశారు.చివరకు లక్ష రూపాయల భారీ మొత్తానికి డీల్ కుదిరింది. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 45,000 లు లంచం తీసుకునేందుకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులను ఆశ్రయించాడు.

- పక్కా ప్లాన్‌తో పట్టుకున్న ఏసీబీ

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో నర్సింహులపేట ఎంపీడీవో కార్యాలయంపై దాడి చేశారు. బాధితుడి నుంచి ఎంపీడీవో

రాధిక, ఎంపీఓ కిన్నెరా యాకయ్యల సమక్షంలో రూ. 45,000 లు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి, వారిని రసాయన పరీక్షల ద్వారా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

- ఆఫీసులో ఆధిపత్యం, కుమారుడి అరెస్ట్

ఈ అవినీతి భాగోతంలో ఎంపీడీవో రాధికా కుమారుడు నాగరాజు కీలక పాత్ర పోషించినట్లు ఏసీబీ విచారణలో తేలింది. ఎంపీడీవో కార్యాలయంలో జరిగే అన్ని రకాల సెటిల్‌మెంట్లు, ఆర్థిక వ్యవహారాలను నాగరాజే వెనకుండి చక్కబెడుతుంటాడని సమాచారం. లంచం డబ్బుల వసూళ్లలో కూడా ఇతనే మధ్యవర్తిత్వం వహించడంతో ఏసీబీ అధికారులు నాగరాజును కూడా అదుపులోకి తీసుకున్నారు.

మీడియా అక్రిడిటేషన్ కార్డుతో హల్‌చల్

ఈ కేసులో మరో ఆసక్తికరమైన షాకింగ్ విషయం ఏమిటంటే ఏసీబీకి చిక్కిన ఎంపీడీవో కుమారుడు నాగరాజు వద్ద మీడియా అక్రిడిటేషన్ కార్డు ఉండటం గమనార్హం. ఓ వైపు జర్నలిస్టుగా చలామణి అవుతూనే, మరోవైపు తల్లి అధికార బలంతో ప్రభుత్వ కార్యాలయంలో చక్రం తిప్పుతూ ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏసీబీ అధికారులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. నిందితులను త్వరలోనే ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

సిరికొండలో సర్పంచులకు అటవీ సంరక్షణపై అవగాహన సదస్సు

(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 11:ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక తేది: 01-06-2026 నుండి తేది: 12-06-2026 వరకు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా ఈ రోజున సిరికొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ సర్పంచులకు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటవీ సంరక్షణ, చెట్ల పెంపకం, వన్యప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ మరియు ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ రవీందర్ రావు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి మరియు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఖ. నర్సింగరావు హాజరయ్యారు. వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీ చందర్ నాయక్ అటవీ సిబ్బంది హాజరయ్యారు,

ముష్టికుంట్లలో భక్తిశ్రద్ధలతో శ్రీ కంఠమహేశ్వర స్వామి జలాభిషేకం

రాథోడ్, బోనకల్, జూన్ 12: బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బంధం నాగేశ్వరావు మాట్లాడుతూ, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్లుగీత సొసైటీ చైర్మన్ దారా నాగేశ్వరావు, సెక్రటరీ బంధం అద్దంకి నాగేశ్వరావు, కోశాధికారి సురభి వెంకన్నతో పాటు మంద రామారావు, బంధం బాబు, దారగాని ముత్యం, దారగాని కృష్ణ, పరచగాని లాలయ్య, జక్క రమేష్, అమిరేసి సంతోష్, బోయినపల్లి మురళి, బోయినపల్లి ఉమామహేశ్వర, అమిరేసి సీతయ్య, బంధం పెద్ద నాగేశ్వరావు, బంధం రవి, బంధం నాగేశ్వరావు, బంధం హుస్సేన్, బంధం ఉదయ్ కుమార్, బోయినపల్లి వీరబాబు, బంధం అనీల్, బంధం రంగయ్య, బోయినపల్లి మంగయ్య, బంధం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.జలాభిషేక కార్యక్రమానికి గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో ఘనంగా సాగింది.

ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డిమాండ్

వికారాబాద్ జూన్ 12 నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్సిళ్లు, యూనిఫాంలు, షూలు, స్టేషనరీ వంటి సామగ్రిని కూడా పాఠశాలల యాజమాన్యమే అధిక ధరలకు విక్రయించడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ పేర్కొన్నారు.వికారాబాద్‌లోని స్లోక ఇంటర్నేషనల్ స్కూల్ అనుమతులు పూర్తికాకముందే భవన నిర్మాణం పూర్తి కాకుండానే అడ్మిషన్లు చేపట్టి లక్ష రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తూ, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న విషయాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు గుర్తించి పుస్తకాలను స్వాధీనం చేయించినట్లు తెలిపారు.ప్రభుత్వ అనుమతులు, నిబంధనలు పాటించకుండా విద్యార్థులు, తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవన నిర్మాణం పూర్తయిన తరువాతే పాఠశాలలకు అనుమతులు ఇవ్వాలని, ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల అక్రమాలను అరికట్టకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజతో పాటు సంజు, అనిల్, పాండు, రెహాన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జూన్ 12 : కొత్తూరు మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయ లావాదేవీలకు సంబంధించిన ప్రధాన రికార్డులను పరిశీలించారు.మున్సిపల్ ఆదాయ,వ్యయాలపై ఆరాతీశారు.పారిశుధ్యం, తాగునీటి సరఫరా విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ లో కంపోర్ట్ యార్డ్, అమృత్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను,నగరాభివృద్ధిలో భాగంగా రూ.80 లక్షలతో నిర్మిస్తున్న పార్క్,డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీలో ఇండ్ల టాక్సీలు అధికంగా ఉండడంతో పై అధికారులతో మాట్లాడి విచారణ చేపడతామని అన్నారు.అక్రమ షెడ్లు,లేఅవుట్‌ల విషయంలో కఠినంగా వ్యవహరిండంతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ట్యాక్స్‌లను వసూలు చేసి ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో (మాదిగ ప్రీమియర్ లీగ్) సీజన్-1 విజయవంతం

నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుండి ఐదు టీములు పాల్గొని (ఎం పి ఎల్) మాదిగ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఎం పి ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతి పోతుగంటి ఉపేందర్ టీం, రెండో బహుమతి పెరుమండ్ల సందీప్ టీం, మూడో బహుమతి ఇంజమూరి రామ్ చరణ్ విజయం సాధించడం జరిగింది. అందులో భాగంగా మనీ ప్రైస్ స్పాన్సర్ పోతుగంటి గణేష్ 5000 రెండో బహుమతి పోలే కిరణ్ 3000 రూపాయలు మూడవ బహుమతి1500 రూపాయలు ఆర్ఎస్ బైక్ పాయింట్ రాజు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా షీల్డ బహుమతి స్పాన్సర్ పెరుమండ్ల అనిల్ మెడల్స్ స్పాన్సర్ పోతిగంటి శేఖర్ ఇవ్వడం జరిగింది. క్రికెట్ కి సంబంధించిన వస్తువులను స్పాన్సర్ చేసింది పెరుమండ్ల కుమార్ మరియు పోతిగంటి శివరాజ్ వాటర్ స్పాన్సర్ అచ్చి భాస్కర్ ఇవ్వడం జరిగింది.ఎం పి ఎల్ విజయవంతం కావడానికి స్పాన్సర్స్ చేసిన ప్రతి ఒక్కరికి మా క్రికెట్ అసోసియేషన్ తరపున సభ్యులు ధన్యవాదలు తెలియజేసారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం, పెరుమాళ్ళ నరేష్

-సంఘాయిపల్లి గ్రామ 9వ సభ్యుడు పెరుమాళ్ళ నరేష్

నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంఘాయిపల్లి గ్రామంలో పెరుమల్ల తిరుపతి అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.గ్రామ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న సంఘాయిపల్లి గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు,బిజెపి సీనియర్ నాయకుడు పేరుమళ్ల నరేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. మృతుని కుటుంబనికి తక్షణ సాయంగా 2,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..

రాంపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సంఘాయిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా మరణిస్తే తనవంతుగా ఆ కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లం కేశవుల్,నర్సింహా, కుమార్, నవీన,ప్రవీణ్, జంగయ్య, దివాకర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెంజర్ల గ్రామంలో సింగిల్ ఫేస్ మోటర్ ఏర్పాటు చేసిన సర్పంచ్

మాట ఇచ్చాను..చేసి చూపించాను.ఊరు అభివృద్ధే నా లక్ష్యం.సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్.పెంజర్ల లో బోరు మోటర్ ఏర్పాటు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 12 :మాట ఇచ్చాను..చేసి చూపించాను ఊరు అభివృద్ధే నా లక్ష్యం అని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి నూతన బోర్ మోటర్ ను సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల నుండి కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే మోటార్ బిగించినట్లు సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకన పల్లి సహదేవ్,అశోక్, సిబ్బంది అజ్జు, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి,

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జూన్ 12:కొత్తూరు మండల పరిధిలోని గూడూరు మరియు మక్తగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు కార్యకర్తల సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకెళితేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు."కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత అండ. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసి పార్టీని అగ్రస్థానంలో నిలపాలని అన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్, గూడూరు సర్పంచ్ దయానంద గుప్తా, గూడూరు సర్పంచ్ బోకుల శ్రీరాములు , దయ్యాల శ్రీను,రాఘవేందర్ రెడ్డి, నవీన్, చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సిద్దు, చంద్రయ్య, రాజు, గుండు కుమార్, పద్మారావు, శేఖర్, విశాల్, దర్శన్, కృష్ణ, మల్లేష్, బాలయ్య, యాదయ్య, అరవింద్, దేవేందర్, జంగయ్య, సంపత్, సతీష్, శ్రీను గౌడ్, కయ్యం, ప్రవీణ్, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై

బీఎల్ఏల కు అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12,(నేటి శుభోదయ),తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ)కు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం భద్రాచలంలోని తెలంగాణ టూరిజం హరిత హోటల్‌లో జరగనుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, అభ్యంతరాల పరిష్కార విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, టీపీసీసీ ఎస్ ఐ ఆర్ సూపర్ ట్రైనర్ కోఆర్డినేటర్ గరిసెల సురేందర్ ముదిరాజ్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం కృష్ణ గారు, ఉప సర్పంచ్ రత్నం కవిత గారు, వార్డు మెంబర్లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, 179 బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ ను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలి

ఏన్మూరు, నేటి శుభోదయ::ఏన్మూరు మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ ఇన్చార్జి నరకుల వెంకటేశ్వర్లు బి ఎల్ ఓ ల కు ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎస్ఆర్ఐ పై అవగాహన కలిగి ఉండాలని బిఎల్వోలు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు, బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు నల్లమోతు రమేష్, మూరబోయిన కృష్ణ, చిట్టిని వీరభద్రం, జనరల్ సెక్రటరీ బోడా ప్రవీణ్ కుమార్, రాములు ,సుజాత పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు నాగసాయి ఏక గళ దీర్ఘ విన్యాసం

- 14 గంటల హనుమాన్ చాలీసా పారాయణం

- ప్రపంచ రికార్డ్ సాధనే లక్ష్యం

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్,నాగసాయి భజన బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఈ 14 న ఎన్నెస్పీ రామగిరి రామాలయం మందిరంలో అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందని భక్తిగీతాల గాయకుడు రాయల నాగసాయి తెలిపారు.ఆదివారం ఉదయం 6.45 నుంచి రాత్రి 8.45 వరకు 14 గంటలపాటు నిర్విరామ భక్తి గానామృతం నిర్వహించబడుతుందని,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం,విశ్వం వరల్డ్ బుకాఫ్ రికార్డ్ తోపాటు ఆక్సిజన్ జాతీయ రికార్డ్ నెలకొల్పడమే లక్ష్యంగా ఈ మహా క్రతువును చేపట్టినట్టు నాగసాయి పేర్కొన్నారు. తన 14 గంటల ఏక గళ విన్యాసానికి కొంత సేపు కొన్ని భజన బృందాలు సహకారమందిస్తాయని,ఈ గానామృతాన్ని ఆస్వాదించి తనను ఆశీర్వదించడానికి భక్తులు,కళాకారులు ఎక్కువ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రపంచ రికార్డు సాధనలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై

బీఎల్ఏల కు అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12,(నేటి శుభోదయ),తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ)కు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం భద్రాచలంలోని తెలంగాణ టూరిజం హరిత హోటల్‌లో జరగనుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, అభ్యంతరాల పరిష్కార విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, టీపీసీసీ ఎస్ ఐ ఆర్ సూపర్ ట్రైనర్ కోఆర్డినేటర్ గరిసెల సురేందర్ ముదిరాజ్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం కృష్ణ గారు, ఉప సర్పంచ్ రత్నం కవిత గారు, వార్డు మెంబర్లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, 179 బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి బిల్డింగ్ లకు భూమి పూజ చేసిన సర్పంచ్ లక్ష్మీనారాయణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :గ్రామ అభివృద్ధి ధ్యేయంగా...ముందుకు సాగుతున్న నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం ఐలాపూర్ గ్రామ సర్పంచ్ మీసాల సిద్దాపురం లక్ష్మీనారాయణ అభివృద్ధిలో మరో ముందడుగు వేశారు.తాను సర్పంచ్ గా గెలిచిన మొదటి రోజు నుంచి తనను గెలిపించిన గ్రామ అబివృద్దికి కోసం పాటు పడుతున్న మీసాల లక్ష్మీ నారాయణ 6 లక్ష రూపాయలతో గ్రామంలో డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు.అంతటితో ఆగకుండా గ్రామంలో వివో బిల్డింగ్ ను(మహిళ భవనం)మంజూరు చేయించారు.మరో వైపు మండలశీలో ఎక్కడ లేని విధంగా రెండు అంగన్ వాడి బిల్డింగ్ లను మంజూరు చేయించటంతో పాటు వాటికి భూమి పూజ చేశారు.గ్రామంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ అంటే లక్ష్మీనారాయణ లాగా ఉండాలని ఇలాంటి సర్పంచు గ్రామంలో ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందనీ ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు.ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మెన్ మీసాల సుదర్శన్,పోగుల గంగాధర్,ఎర్రబెల్లి రాజు,వర్డ్ మెంబర్స్ మేకల సురేష్,చెంచుల గురవయ్య,ఎర్రబెల్లి చిరంజీవి,దినేష్,ఎర్రబెల్లి రాజు,నర్సయ్య,నర్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులను

రాజీ చేసుకోవాల్సిందిగా కోరిన...

డి.ఎల్.ఎస్.ఏ. సెక్రటరీ రాజేందర్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 12,(నేటి శుభోదయ),మణుగూరు కోర్టు నందు జిల్లా న్యాయ సేవా సంస్థ (డి.ఎల్.ఎస్.ఏ.) సెక్రటరీ రాజేందర్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్ తదితర కేసులను రాబోయే లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని, దీనివల్ల కక్షిదారులకు సమయం మరియు ధనం ఆదా అవుతాయని తెలిపారు. న్యాయ వాదులు తమ వద్ద ఉన్న రాజీ చేయదగిన కేసులను గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరుపరిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు. న్యాయవాదుల సహకారంతో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మణుగూరు కోర్టు జడ్జి కంభపు సూరి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురు కృష్ణ, జనరల్ సెక్రటరీ వీర మధుసూదన్, న్యాయవాదులు, కుర్మా విజయరావు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, వాసవి,రమేష్, సునీత,సుస్మిత, ప్రియాంక,కోర్టు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి: ఎస్ఐ వినయ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు నందిపేట్ మండలం మల్లారం గ్రామంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నందిపేట్ ఎస్ఐ వినయ్ హాజరై యువతకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడితే శారీరక,మానసిక ఆరోగ్యంతో పాటు విద్య,ఉపాధి అవకాశాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు,నిల్వ,రవాణా చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని ఎస్ఐ వినయ్ పేర్కొన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అనంతరం యువతతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి,డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

నర్సింగ్ కాలేజ్ ను సందర్శించిన కలెక్టర్

విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు ఆదేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :మాక్లూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు.కాలేజీ ఆవరణను పరిశీలించిన సందర్భంగా ప్రహరీ లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,నర్సింగ్ కాలేజీ వద్ద,పరిసర ప్రాంతాలలో పోలీసులు పెట్రోలింగ్ చేసేలా చూడాలని అన్నారు.తుది దశలో కొనసాగుతున్న నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేసి,వివరాలను అడిగి తెలుసుకున్నారు.యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయించాలని,విద్యార్థినులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో భేటీ అయ్యారు.విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు.తన వెంట తెచ్చిన డైరీలు,చాక్లెట్లు,బహుమతులను అందించారు.నర్సింగ్ కోర్సు ఎంతో డిమాండ్ కలిగిన చక్కటి కోర్సు అని,ఏకాగ్రతతో ఇష్టంగా చదువుకోవాలని హితవు పలికారు.కరోనా సమయంలో పారా మెడికల్ సిబ్బంది అందించిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు.సేవా భావంతో కూడిన నర్సింగ్ కోర్సు వల్ల ఉద్యోగ అవకాశాలతో పాటు ఆకర్షణీయమైన వేతనాలతో విరివిగా ఉపాధికి లభించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.స్మార్ట్ ఫోన్,సోషల్ మీడియా వంటికి ఒకింత దూరంగా ఉండాలని,ఉన్నత భవిష్యత్తు కోసం ప్రణాళికతో ముందుకు సాగాలని విలువలను పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా,వారి కలలను నిజం చేయాలని,అధ్యాపకులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.కాగా వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యార్థినులకు జాగ్రత్తలు సూచించారు.ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఏవైనా అనుకోని ఘటనలు జరిగితే సఖీ వన్ స్టాప్ సెంటర్ ను సంప్రదిస్తే,వారు అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ న్యాయం జరిగేలా కృషి చేస్తారని,మీ వ్యక్తిగత గుర్తింపు బయటపడకుండా గోప్యత పాటిస్తారని కలెక్టర్ తెలిపారు.బాలికల రక్షణకు,వారి ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని,బంధువులు అయినా సరే లోనికి రాకుండా చూడాలని నిర్వాహకులను,సిబ్బందిని ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ శేఖర్,నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భూలక్ష్మి తదితరులు ఉన్నారు.

కోతూర్ వై-జంక్షన్ అండర్‌పాస్‌ను పరిశీలించిన డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్

వర్షాకాల సన్నద్ధతపై అధికారులకు కీలక ఆదేశాలు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 12 :జాతీయ రహదారి-44పై కోతూర్ వై-జంక్షన్ అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలను పరిశీలించేందుకు ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) శివమ్ ఉపాధ్యాయ్, ఐపీఎస్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో షాద్‌నగర్ ట్రాఫిక్ సిబ్బందితో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. తనిఖీ సందర్భంగా అండర్‌పాస్ నిర్మాణం భారీ వర్షాలకు నీటి నిల్వకు అనుకూలంగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలు, తక్కువ ఎత్తు వాహనాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని గుర్తించారు. డ్రైనేజీ వ్యవస్థలో మట్టి, నిర్మాణ వ్యర్థాలు, తాత్కాలిక కాంక్రీట్ అడ్డంకులు నీటి పారుదలపై ప్రభావం చూపుతున్నట్లు గమనించారు. అలాగే బహిర్గతమైన యుటిలిటీ కేబుళ్లు, కొనసాగుతున్న నిర్మాణ మార్పులు కూడా భద్రతాపరమైన ఆందోళనలు కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్ ఎన్‌హెచ్ఏఐ అధికారులకు డ్రైనేజీ కాలువలను తక్షణమే శుభ్రపరచి వర్షపు నీరు వేగంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, శాశ్వత బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులకు నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరినప్పుడు వెంటనే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, ఎన్‌హెచ్ఏఐ అత్యవసర బృందాలతో సమన్వయం చేసుకుని నిలిచిపోయిన వాహనాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రజలకు సూచనలువర్షాకాలంలో నీటి లోతు తెలియని అండర్‌పాస్‌లలో వాహనాలను నడపవద్దని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన అండర్‌పాస్‌లను పూర్తిగా నివారించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. లేన్ క్రమశిక్షణ పాటించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. అలాగే వర్షాకాలంలో ప్రయాణానికి ముందు వాహనాల బ్రేకులు, వైపర్లు, హెడ్‌లైట్లు, టెయిల్‌లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని ట్రాఫిక్ పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు..

బీటీ రోడ్డుపై భారీ గొయ్యి - ప్రయాణికులకు ఇబ్బందులు

కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని నిర్ధవెల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై భారీ గొయ్యి ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుమధ్యలో ఏర్పడిన ఈ గొయ్యి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ వెంటనే స్థానిక సీఐ నరహరికి సమాచారం అందించారు. స్పందించిన సీఐ నరహరి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.రోడ్డుపై ఏర్పడిన గొయ్యి వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారిందని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో తక్షణమే ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే దెబ్బతిన్న రహదారిని అత్యవసరంగా మరమ్మతు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సర్పంచ్ భాస్కర్ గౌడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ముత్యాలు, శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కే.వీ, అధ్యక్షులు పులి, కార్యదర్శి పుట్టాలను సత్కరించిన ఆకుల, శీలంశెట్టి తదితర ప్రముఖులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా కే.వీ.నర్సింహారావు, అధ్యక్షులుగా పులి ప్రభాకర్, కార్యదర్శిగా పుట్టా రవిలు ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. మామిళ్లగూడెంలో శుక్రవారం సాయంత్రం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం తదితర ప్రముఖులు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నర్సింహారావు, అధ్యక్షులు ప్రభాకర్, రవిలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి నాగకృష్ణ,పెద్దినిడి శరత్, దసరా మధు,వనం శ్రీను,సాయి, ఆకుల సురేష్ తదితరులు ఉన్నారు.

బహుజన ఆశా కిరణం చిట్యాల శ్వేత

బానోతు బద్రు నాయక్ - బహుజన పోరాట యోధురాలు , ఐలమ్మ వారసు రాలు

శ్వేత : భూక్య ఉపేంద్రబాయి - బాధితులకు న్యాయం చేయడమే నా లక్ష్యం :

మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత

ఖమ్మం, నేటి శుభోదయ ::: వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వారసు రాలిగా , రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బహుజనుల ఆశా కిరణం అని తెలంగాణ రాష్ట్ర లంబాడి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అన్నారు . మహిళా కమిషన్ సభ్యురాలిగా తొలిసారి ఖమ్మం పర్యటన సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక బీ కే బజార్ లోని వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బహుజన జెఏసి జిల్లా కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలికి , అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బద్రూ నాయక్ మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథం కలిగిన శ్వేత మహిళ కమీషన్ సభ్యురాలు కావడం బహుజనులకు ఎంతో సంతోషదాయక అంశమన్నారు. చిట్యాల శ్వేత , ఐలమ్మ ముని మనవరాలు కావడం తోపాటు ఆమె పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకోవడ విశేషం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్ర ను కొనియాడారు. ఐలమ్మ తో పాటు చిట్యాల శ్వేత మామ రామచంద్ర లకు నివాళు లర్పించారు.వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి మాట్లాడుతూ ఆనాడు చిట్యాల ఐలమ్మ చూపించిన పోరాట స్ఫూర్తి చిట్యాల శ్వేత లో కూడా ప్రస్ఫుటం కావడం గర్వకారణమన్నారు. మహిళల పట్ల ముఖ్యంగా బాలికల పట్ల జరుగుతున్న లైంగిక దాడుల విషయంలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున వారికి ఎక్స్గ్రేషియా తోపాటు వైద్య సదుపాయాలు అందజేయాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చూపిన దారిలో తాను కూడా సాధికారతకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఖమ్మంలో మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ను ప్రస్తావిస్తూ ఈ విషయంలో ప్రభుత్వం తరపున , మహిళా కమిషన్ తరపున తగిన న్యాయం జరిగే విధంగా పాటుపడతానన్నారు . తొలుత వీరనారీమణులతో పాటు ఇతర దివంగత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి , ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత దంపతులను సన్మానించారు . ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు సరోజినీ , రమణి , నాగమణి , శ్రీదేవి , జాన్వి , షరీఫా బేగం , మాధవి , కే . లక్ష్మి , త్రివేణి ,కవిత ,చంద్రశ్రీ , బహుజన జేపీసీ నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , తోటపల్లి శ్రీను , నకరికంటి సంజీవరావు , ధారా సంజీవరావు , రేగళ్ల వీరభద్రం , అఖిల్ , బాలకృష్ణ , వి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు .

దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్, బైక్ రైడర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

మంథని/?పెద్దపల్లి, జూన్ – 12 నేటి శుభోదయ:తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా, దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్లు మరియు బైక్ రైడర్ల విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 నుండి 45 సంవత్సరాల వయస్సు గలిగి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవింగ్/రైడింగ్ అనుభవం, ప్రాథమిక ఇంగ్లీష్ మాట్లాడటం, చదవడం తెలిసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ఉద్యోగాలకు 100% కమిషన్ ఆధారిత ఆదాయం ఉంటుందని, పనితీరు ఆధారంగా క్యాబ్ డ్రైవర్లకు నెలకు సుమారు ఏఈడి 2,500 నుండి ఏఈడి 4,000 (సుమారు ?64,850 నుండి ?1,03,770) వరకు, బైక్ రైడర్లకు నెలకు సుమారు ఏఈడి 2,500 (సుమారు ?64,850) వరకు సంపాదించే అవకాశం ఉంటుందని,దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 25, 2026. ఆసక్తి గల అభ్యర్థులు నోటీసులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తుది ఎంపిక అనేది యజమాని అవసరాలు, పత్రాల పరిశీలన, వైద్య పరీక్ష, సిబిడి /సెక్యూరిటీ క్లియరెన్స్, కంపెనీ నిబంధనలకు లోబడి ఉంటుందని, మరింత సమాచారం కోసం అభ్యర్థులు 9440049520, 9440048590 నంబర్లలో సంప్రదించగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం!

సర్పంచ్ శేఖర్ యాదవ్

సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్

--కటికెల శేఖర్ యాదవ్..!



నేటిశుభోదయ: తలకొండవల్లి: తలకొండవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ స్వయంగా పనులను ఎక్కడ నీటి నిల్వలు లేకుండా తీసుకుంటున్నారు. గ్రామంలోని ప్రధాన విధులు, కాలనీలో డ్రైనేజీలలో పేరుకు పోయినా మురుగు, చెత్తను తొలగిస్తూ పరిశుద్ధ కార్మికులతో కలిసి పనులు నిర్వహిస్తున్నారు. వర్షంకాలం దృష్ట్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తూ చర్యలు చెప్పటారు ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని కోరారు స్థానిక సర్పంచ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు అభినందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే,ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు.ఈ దిశగా పాఠశాలలు,కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది.పోలీస్,నేషనల్ హైవే అథారిటీ,ఆర్ అండ్ బి,రవాణా శాఖ,ఆర్టీసీ,పంచాయతీ రాజ్,విద్యుత్,వైద్యారోగ్యం,మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు,రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి,ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు.ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు మార్గనిర్దేశం చేశారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో,సమిష్టిగా కృషి చేయాలన్నారు.వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని,దీనిని దృష్టిలో పెట్టుకొని రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.అతి వేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు,వాహన డ్రైవర్లకు,ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు.బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఎక్కడ ప్రమాదం జరిగినా,అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని,తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రమాదాలకు కారణం అవుతున్న ఆక్రమణలను సంబంధిత శాఖలు సమన్వయంతో తొలగించాలని సూచించారు.పీ.ఎం రహే వీర్,పీ.ఎం రాహత్ కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డీపీఓ శ్రీనివాస్ రావు,డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,ఆర్ అండ్ బీ ఈ.ఈ అజ్మీర,ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,ఎన్.ఐ.సీ అధికారి మధు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్,ఈ-దార్ మేనేజర్ హర్షరెడ్ క్రాస్ ప్రతినిధి బస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మంత్రి దనసరి సీతక్క, నెలికంటి సత్యం, కూనంనేని సాంబశివరావు

ఖమ్మం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్న టిఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రజక మైనర్ బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తూ ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయతీ రాజ్ , శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు . అదే విధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆర్థిక సహాయం చేస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిమ్స్ సూపరింటెండెంట్ తో వైద్య వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలిక తీవ్ర అన్యాయానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అన్నివిధాలుగా అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటువంటి సంఘటనలు సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఘటనకు బాధ్యుడైన నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు.ఈకేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి పూర్తి న్యాయం చేయాలని కోరారు.

వైద్య సేవలను నిర్లక్ష్యం చేయరాదు- డిఎంహెచ్ఓ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ఆరోగ్య కేంద్రశీలో ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను,ఓపి రిజిస్టర్,మందుల స్టాకు రిజిస్టర్ ను,రిపోర్టులను తనిఖీ చేశారు.వ్యాక్సిన్ లను నిల్వచేసే ఐఎల్ఆర్ లో ఉష్ణోగ్రతలను రికార్డు చేయాలని అన్నారు.అనంతరం సమీక్ష నిర్వహించడం జరిగింది.ప్రతి గర్భిణీ స్త్రీని12 వారాల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని వారిలో ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను హైరిస్తూ గర్భిణీలుగా గుర్తిస్తూ ప్రత్యేకంగా ప్రసవ ప్రణాళిక రచించాలన్నారు.ఉద్యోగులందరూ సమయపాలన పాటించి సమయానికి హాజరుకావాలని,నియమ నిబంధనలు ఉల్లంఘించి విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఉపకేంద్ర పరిధిలో కేటాయించినటువంటి లక్ష్యాలను 100% పూర్తి చేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కోరారు.వారం తిరిగేలోపు అసంపూర్తి రికార్డులన్నింటినీ పూర్తిచేయాలని,ఆరోగ్య కేంద్రశీలో పరిశుభ్రత పాటించాలని హెచ్చరించడం జరిగింది.తనిఖీ సమయంలో వైద్యురాలు డాక్టర్ కీర్తి,నర్సింగ్ ఆఫీసర్ లు నేహా,అర్చన ఉన్నారు.



తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తి అంచనాలపై పరిశోధనకు రాజేశ్వర్ కు డాక్టరేట్ ప్రధానశీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :తెలంగాణ విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థి పాలెపు రాజేశ్వర్ "తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వ్యవసాయ ఉత్పత్తి అంచనాలలో డేటా సైన్స్ అనువర్తనాలు" అనే అంశంపై అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి ప్రొఫెసర్ కె.సంపత్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.ప్రొఫెసర్ వి.వి.హరగోపాల్ ఉస్మానియా యూనివర్సిటీ (రిటైర్డ్) బాహ్య పరిశీలకుడిగా వ్యవహరిశీచా రు.ఈ పరిశోధన ద్వారా వ్యవసాయ రంగంలో పేరుకుపోయిన భారీ చారిత్రక పంట డేటా,వాతావరణ సమాచారం,నేల లక్షణాలు ఇతర వ్యవసాయ అంశాలను డేటా సైన్స్ పద్ధతులతో విశ్లేషించి భవిష్యత్ పంట ఉత్పత్తిని ఖచ్చితంగా అంచనా వేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం,పంట రకం,ప్రాంతం వంటి కీలక అంశాల ఆధారంగా మెషిన్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి పంట దిగుబడి అంచనాలను రూపొందించడం జరుగుతుంది.ఈ పరిశోధన ఫలితాలు రైతులకు పంట ప్రణాళికలో,ప్రభుత్వానికి వ్యవసాయ విధానాల రూపకల్పనలో,ఆహార భద్రతా నిర్ణయాల్లో ఎంతో ఉపయోగపడతాయని పరిశోధకుడు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ లు విద్యార్థిని అభిందించారు.

గల్లీలోని సమస్యలను తెలుసుకున్న నగర మేయర్,మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 12 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని 12వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ,తాగునీటి సరఫరా,రోడ్ల సమస్యలపై నగర మేయర్ ఉమారాణి రమేష్,నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా 12వ వార్డు ఇంచార్జ్ ఆదిత్య పాటిల్,ఏఈ ఇనాయత్ కరీం,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సోలోమన్ రాజ్,మున్సిపల్ జవాన్లు,మున్సిపల్ సిబ్బంది,కాలనీ సభ్యులతో కలిసి పలు ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలు,తాగునీటి సరఫరాలో ఏర్పడుతున్న ఇబ్బందులు,దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన మేయర్,మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం,పరిశుభ్రమైన,అభివృద్ధి చెందిన నగర నిర్మాణమే తమ లక్ష్యమని మేయర్ ఉమారాణి రమేష్,మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు.ప్రజల నుండి వచ్చే ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని,వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని,అధికారులు,ప్రజాప్రతినిధులు,కాలనీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ప్రతి వార్డులో ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా నగర పాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మేయర్ ఉమారాణి రమేష్,మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు.

ఒడిశా రాష్ట్ర పర్యటనలో పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు

- గ్రామీణాభివృద్ధి విధానాల పరిశీలన

ఒడిశా, నేటి శుభోదయ :::(మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: జాతీయ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు ఒడిశా రాష్ట్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అక్కడి గ్రామీణ ప్రాంతాలను సందర్శించి ప్రజల జీవన విధానం, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక స్వపరిపాలన వ్యవస్థ అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై అధ్యయనం చేశారు.అనంతరం నాయకులు పూరి జగన్నాథ్ దేవాలయంలో శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోణార్క్ సన్ టెంపుల్ తో పాటు కోణార్క్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రాలను సందర్శించి అక్కడి చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి పుసులూరి నరేంద్ర (ఖమ్మం జిల్లా, తెలంగాణ, తెట్టెల పాడు), ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి(కర్నూలు జిల్లా), తెలంగాణ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుస్కూరు అశోక్ రావు (కరీంనగర్ జిల్లా)సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి (విశాఖ జిల్లా)ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం జిల్లా)వై.వినోద్ రాజు (అనకాపల్లి జిల్లా)వానపల్లి ముత్యాల రావు (విశాఖ జిల్లా)కొత్తపు ముని రెడ్డి(కడప జిల్లా)సింగం శెట్టి సుబ్బ రామయ్య(కడప జిల్లా)గోగినేని వసుధ (గుంటూరు జిల్లా)సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (ఒంగోలు) గౌరవ సలహాదారు వీరభద్ర ఆచారి (ఒంగోలు)

చిత్తూరు ,శ్రీకాకుళం జిల్లా ల పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ (చిత్తూరు) భానోజీ నాయుడు (శ్రీ కాకుళం)అనంతపురం ,విశాఖ ,పచ్చిమ ,తూర్పు గోదావరి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు(అనకాపల్లి)వెంగమ నాయుడు (అనంతపురం)లక్ష్మణ్ రావు (పశ్చిమ గోదావరి)ఎన్వీ సుబ్బా రావు (కోన సీమ జిల్లా)సర్పంచుల సంఘం మరియు పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్(అనంతపురం),గోపి రెడ్డి వెంకటేష్ (నెల్లూరు)నాగేంద్ర రెడ్డి (నెల్లూరు)యలవర్తి లక్ష్మి (బాపట్ల జిల్లా)బుచ్చిరాజు (కోన సీమ)ప్రసాద్ (తూర్పు గోదావరి జిల్లా)రౌతు శ్రీనివాస్ (శ్రీకాకుళం జిల్లా)తదితరులు పాల్గొన్నారు.